విశాలాంధ్ర

కథానిక

నోటికాడ పైరు

పరంధామయ్య

"కొక్కొరోకో" కోడి కూత విన నానే వులిక్కిపడి లేచాడు వెంకటేశు. పక్కకు మెత్తగా వేసుకున్న బరిగడ్డి ..ల గల మంది. తలుపు తీసుకొని బయటికొచ్చాడు. నెల కూకబోతుంది. చాలా చుక్కలు వాటాలి పోయినయ్. "ఎండ బడొచ్చింది - తుమ్మల బీటికి పొయ్యేప్పటికీ బాగా తెలిసిరి స్తది" అనుకుంటూ యింట్లోకివచ్చి "ఏమేయ్-లే-లే-కానిచ్చి సద్దికూడు కట్టు-" అంటూ భార్యను లేవగొట్టాడు.

"యాంది పకటే కేకలు ఎందుకూ" పోలమ్మ కళ్ళునులుపుకుంటూ లేచింది.

"లేచి సద్ది కూడుకట్టే ఎండబడి పోతుంటే-" అంటూ దాపునే వున్న కసారా దగ్గరకు లగుదోలాడు.

"నారాయణా - నొరే - లేవరా-" కేకేశాడు.

"ఏందే యింకా చాలా చీకటుందె" అంటూ నారాయణ బయటికొచ్చాడు.

"ఏం చీకటిరా - తూరుపు మైలిడ స్తుంటే".

వెంకటేశు భార్య దుత్తకుసద్దికూడు పెట్టి యిచ్చింది. నారాయణ దుత్త అందుకొని గడ్డపారకు తగిలించుకొన్నాడు. వెంకటేశు చుట్ట వెలిగించుకొని పార భుజాన వేసుకొని బయలు దేరాడు. దూరాన కుక్కలు మొరుకుతున్నయ్. పూరుదాటి పొలం గట్టు మీద కొచ్చిందాకా ఎవరూ మాట్లాడలేదు.

"రాత్రి చాన పొద్దుపోయిందాక - [illegible] చూచి - నీవెంటకి రాకపోతె-[illegible]స్తుంటె నిదరపొయ్యాను. ఇంతకి కాంతయ్య బీట్లో కి వచ్చాడూ" "వొచ్చాడు. నిన్న మాపిటేళ కాంతయ్యని తీసుకపోయి గుర్తులు పెట్టించుకొని వస్తినే, రెండెకరాలకి పైనుండేట్టుంది-" చుట్ట నోట్లోంచి తీసి తుబుక్కున పూసి నుసిరాల్చి మరల చుట్ట నోట్లో పెట్టుకొని పొగ వదల సాగాడు వెంకటేశు.

"దాని పోబిడీ ఎవుడికి అంతుబట్టలా లేకుంటే తలా కానింతా కట్టేసుకొనే వాళ్ళే"

"దానికే గదట్రా రెండో నరమాన వుడి కంట బడకుండా బయలుదేరటం"

"ఇంతకి కొండిరెడ్డియామటాడొ"

"ఏమనేందుకు ఆయనవైతే కదూ - యిన్నాళ్ళు అనుభవించాడు. కాంతయ్య పున్నమా అని అది కాస్తా బయటపెట్టాడు. వూళ్లోకి మొదటి మాగాణి కాదూ బాగా చేసుకొంటె."

"కొండిరెడ్డి వూరుకు సేమనిషి కాడే"

"వూరుకోక ఏంజేత్తాడోయ్. లేకుంటే ధూంధాం జేత్తాడు. జేసుకొని కాంతయ్య అంతా సరిజేత్తానన్నాడుగా"

"కాంతయ్య కేమన్నా మట్టి జెప్పాడ్లా"

ఆ మిట్టనుండే మట్టి రెండు సారుగులు తిరిగొట్టిచ్చేది. ఆయన తన పల్లానికి తోలుకుంటాడంట."

"ఈ మట్టేస్తే బాగా తిరుగొస్తుంటదిలే యిప్పు డుత్తేపుడు పొంగుతుంది. పల్లమన్నమాటేగాని."

"కొండిరెడ్డి సేమో మట్టడిగాడంట కాంతయ్య, యీవంటె యీవన్నాడంట. యిట్టనానీపనని - తుమ్మబీటికే యెనుకు పెట్టాడు, ముప్పై యకరాల బీటిలో పోరంబోకు ఎక్కడుందో కని పెట్టడం మాటలా - వాడ్లుపెట్టి పోయాడు మారాజు. ఒకసారి నేను అనిపుణ్ణా - కాస్త శివాయి. పొలం చూసిపెట్టమని దాన్ని మనసులో పెట్టివుణ్ణాడేమో - మొన్న చేలోకి పోతుంటే కనబడ్డాడు. "ఏంరా వెంకటేశు, మంచి పోరంబోకుంది. చేసుకుంటావా అన్నాడు చేసుకుంటా వండి, మీ పొదాలచలవన అన్నాను. సరేరేపు కనబడమన్నాడు. అప్పుడే యీ సంగతి నీలో అన్నాను గదూ-నిన్న పైటేల పోయ్యాను. నన్ను చూస్తూనికే బయలుదేరిచ్చి తుమ్మల బీటికి తీసుకపోయాడు. హద్దులు చూపించాడు. బలేగెట్టోడులె."

"ఈ యాల చుట్టూగెనిమేయటం అవట్టంటే."

"యెయ్యాల నామకార్థం హద్దు పొడుగున పారొరువనయేసి యింకోడు పాలుపడకుండా బిగిచ్చేద్దాం" వెంకటేశు నారాయణ తుమ్మల బీటికి చేరేప్పటికీ మసక చీకటి వదల్తూంది. సద్ది కూడు దుత్తలు వకచోట పెట్టి హద్దులు చూసుకున్నారు. వెంకటేశు గడ్డపార తీసుకొని పొడుస్తుంటె - నారాయణ - పాతతో గనిమేయ సాగాడు.

"చానా మరమత్తు వుండేట్టుంది. మామా-"

"వుండదయితే - తేరగ్గా వస్తదట్రా యేదయినా-"

"ఆతట్టు తుమ్మ పొదలు మరీ చిక్కంగా వుండయ్యే"

"మొదుర్లువరక్క పోయారు. చిగురించి రెబ్బలేశినయ్ - ఆ మోట్లన్ని తీయాలి. యీ తట్టుమిట్ట రెండు సారుగులు పెట్టి మట్టితిర్గొడితే కాంతయ్య తోలించుకుంటాడు. మిగద్ది ఆ పల్లానికి యేయాల అయితే-యేంమంచి గడ్డగదూ-" "యిది మనకే అవద్దంటావా-"

"చేసుకొంటె అవద్ది. ఎక్కడ శివాయి పొలాలున్న హరిజనులకు చేసుకోడాని యీమన్నారంట. హరిజనులకుంటె ఎవరనుకున్నావ్ - మనమే."

సాయంత్రానికి చుట్టూ గనిమేసి యింటికి రాగా-కొండారెడ్డి మనుషులు వచ్చి పోయారని పోలమ్మ వెంకటేశుతో చెప్పింది. వెంకటేశు మూలనున్న కర్ర తీసుకుంటూ "నీవు కానిచ్చి నీళ్ళు పోసుకోరా-నేనటు పోయినస్తాను అంటూ గడపదాటాడు.

"తిండి తిని పోరాదూ - సగం పొద్దు పోద్దేమో-" పోలమ్మ గడపదాకా పోయి అన్నది.

"యిప్పుడెక్కడలేవే ఎందుకో-అటు పోయివస్తే-" వెంకటేశు ముందుకు పోతూనే అన్నాడు.

"దేనికో సమో యెందుకవద్ది. తుమ్మలబీటిసంగేకదూ-లేనిపోస్తి బలంతులతో పెట్టుకొని మీరేనాయేగేది-" వెంకటేశు, భార్యమీద కస్సుమని లేచాడు. కస్సుబుస్సులాడుతూ బయటకు పోయాడు.

"యిదీకరస మీ మామది - మాట చెప్పితే కస్సుమంటాడు."

"అన్ని పొరజూశేలేవె - మా మపూనుకున్నది."

"నీకూ తెలస్తదిలే-కానిచ్చి నీళ్ళికి లేయ్ అమ్మి నీకోసం సందులో కని పెట్టుకొనివుంది."

నారాయణలేచి దొడ్లోకి వెళ్ళాడు.

"కానిచ్చిరా - నీళ్లు చల్లగా పోతుంటె-" నారాయణ భార్య చిన్నమ్మి ముంత పట్టుకొని అన్నది. నారాయణ త్వరగా తడుపు చిత పెట్టుకొని భార్య అందించే నీళ్ళముంత అందుకున్నాడు.

నారాయణకు అన్నంబెట్టి చిన్నమ్మ దగ్గర నిలబడింది. కిరసనాయిలు బుడ్డి కొగగొట్టుతూ వెలుగుతుంది.

వెంకటేశు వచ్చేప్పటికి చాలా పొద్దుపోయింది. పోలమ్మతప్ప అందరూ నిదురపోయారు. దీనికేగదూ తిండి తిని పొమ్మంది—"

ఏంది నీ గుంజులాట - పెద్దమనుషులతో మాట్లాడుతుంటె వకలాగానా అవుద్ది—"

"ఇంతకీ కొండిరెడ్డియామన్నాడు-"

"అనే దేముంది. కాంతయ్యని పిలిపించాడు. కాంతయ్య వచ్చి పొలం పోరంబోకనేటప్పటికి గుర్లు తేలేశాడు. అయినా తమాయించుకొని అది యేమీ పోరంబోకి-పట్టా కివ్వరే అన్నాడు. చేసుకొని తినేవాళ్ళకి పట్టా లెందుకులే అన్నాను. సరే నీయిష్టం పొమ్మన్నాడు—"

"పట్టాకివ్వకపోతే తీరా చేసుకున్నా-యింకోరు లాక్కుంటే".

"ఎంత కొట్లే గాళ్ళకి నుంచ-అంతి తేరగాలేదు. మనం చేసుకున్నంత కాలం మనకిందనే వుంటదని కాంతయ్య చెప్పాడు—"

"తిరిపిగాడికి పట్టాకిస్తారంటనే - మనకెందుకీపు—"

అది శివాయి పొలం యిది పొరంబోకు - శివాయికిస్తారు."

"అట్టాటి పొలమే సంపాయించక పొయ్యారు."

మంచిదుంటేగదూ - ఆ తిరిపిగాడి పొలం వుర్త బొల్లి సవుడు. పండేనాయేడ్నేనా"

"కానిచ్చి నీళ్ళికిలే - జాముకోడి కూసింది."

"దున్నపోతులు లాక్కుంటుండయి నీళ్లు పెట్టారూ."

"నారాయణ నీళ్ళకి తోలి గేడ్జేస్తినే నిన్ను చూసి లాక్కుంటుండయ్ గడ్డి!

"అప్పుడే సప్పంగాతినేసినయ్-నువు నీళ్ళు తోడుపో- నేను వీటికి కాస్త గడ్జేసి వస్తా"

సాగుబడి రోజులొచ్చినయ్. తుమ్మల బీటుకు చుట్టుపక్కల నారేతలు వేస్తున్నారు. వెంకటేశు తనకొత్తమాగాణికి దాపున్నే నారుపోసిపెంచాడు. చేను మరామత్తుకూడా అయింది. వెంకటేశు నారాయణతో కలసి తన కొత్తమాగాణికి పారుదల కాల్వ త్రవ్వుతున్నాడు. పాలమ్మ రొప్పుతూ రోజుతూ వచ్చి ఏదో చెప్పబోయి మాటరాకకూలబడ్డది.

ఏమిటే ఏం జరిగింది వెంకటేశు తెల్లబోయి అన్నాడు.

"ఏముంది, కొంపమునిగిపోతే పోలీసోడొచ్చి—"

"పోలీసే ఎందుకూ ?" వెంకటేశు గుండెల్లో లైర్రు పరుగెత్తినయ్.

"నీ పేరుఅడిగి కాగితాలొచ్చిండయ్ ఎటు పోయారని అడిగాడు:"

"ఏం కాగితాలే"

"ఎవరో కేసు పెట్టారంట."

"కేసా-"

"లేనిపోనిది యిదొకటి పెట్టుకొని ఆ కొండిరెడ్డి వకలాగాన ఏడిపిస్తాడూ అందుకే నేను నెత్తిన నోరుపెట్టి కొట్టుకున్నా."

"ఇక చాలించు అయితే మేమిప్పుడు రావాలంట్నా"

"వచ్చి కాగితాలుతీసుకోవాలంటె"

"తీసుకోక పొతే-"

"అమ్మో - యింకేముంది. ఏదో వారంటంట. ఈ మాకొచ్చి లాక్కొళ్ళతారట-"

"ఆ యేం గొడవరా యిది" నారాయణతో అన్నాడు.

"ఏమిటో పోయి కనుక్కొందాం పా-"

వెంకటేశు మొఖం వేలాడేసుకొని యింటి కొచ్చాడు. నారాయణతో తాను కాంతయ్యతో మాట్లాడిన విషయం చెప్పుతుండగా పోలమ్మ విని,

"లేనిపోస్తి మెయ్యాబాయి మెడకు తగిలించుకొన్నట్టయింది. బలంతులతో మనకు పోరు వొద్దా అని పెత్తుకుంటుంటే ఇన్నారూ-" అన్నది.

"అయినా అక్కడ చెల్లెక్కడిని మామా కొట్టడానికి"

"మోట్లు రెబ్బలేశినయ్ - అనిచెలిగాము. చెట్టుకొట్టారని కేసు బనాయించారు-"

"గెవుర్మెంటు మనషత్ మంటివే - యిదేందే యీ పని."

"ఏమోరా-ఎంత అన్యాయమో చూడు."

"యిప్పుడు డబ్బెక్కడ తెస్తావూ"

"నాకాళ్ళ గొలుసులు కుదువబెట్టి తెచ్చుకోండి-"చిన్నమ్మ తలుపుచాటున నిలబడి అన్నది.

"నీ గొలుసులకి ఎంతొస్తది తల్లీ - వొద్దులే - ఎట్టనో తంటాలు పడతా - నేనటు పావుకారు మంగయ్యదగ్గర కెళ్ళొస్తాగాని - ఒరే నారాయణా నీవు అన్నంతినిపోయి కాలవ తొవ్వుతుండు. యింతలో వస్తా" అంటూ కర్ర తీసుకొని వెళ్ళిపోయాడు.

పావుకారుకు రెండురూపాయల వడ్డీకో ప్రోనోటు వ్రాయించియిచ్చి వందరూపాయలు తెచ్చాడు, వెంకటేశు. కాంతయ్యకు పాతిక రూపాయిచ్చి మిగత యింట్లో భద్రంగా దాచి పొలానికెళ్ళాడు. ఆరోజే చీకటిపడ్డాక కాలవపని పూర్తిజేశారు. తుమ్మల బీడు మాగాణికి నీళ్లుపెట్టి వెంకటేశు నారాయణ చెరో అరక కట్టుకొని దున్నసాగారు. మూడు రోజుల్లో రెండెకరాలు మడక అయింది. మరునాడు నారే తలేసుకొందామని నుము [illegible]

తుమ్మలబీడు కొత్త మాగాణికి నారేలవేసేశారు. నారాయణ-వెంకటేశు తమ కొత్త మాగాణి పచ్చగా పైరుతో

(మిగతా 6 వ పేజీలో)

జీవితానుభూతుల ఆవిష్కరణమే అభినయం

వాతావరణ పరిజ్ఞానం, రసానుభూతి, భావ వ్యక్తీకరణ

[ఉదయం నాగది తలుపు కొట్టిన వప్పుడు.]

నేను : యెవరు...రాండి.

[18 ఏండ్ల అపరిచిత వ్యక్తి జంకుతూ ప్రవేశించి నా కేసి కళ్ళెప్పగించి చూసింది. చేతిలో సంచిని గట్టిగా నలిపేస్తోంది.]

ఆమె : నా పేరు కిన్నెర...మీరు ...మీరు అభినయం నేర్పుతారటగా?

నేను : ఊ హుం ... అభినయం లాంటి కళలు నేర్పితే అబ్బేవికావు. ఏకళలోనైనా ప్రావీణ్యం సంపాదించాలంటే ప్రతిభ ఉండాలి. లేకపోతే రాణించదు. సాధనచేసి కళను పెంపొందించుకోవచ్చుగాని ప్రతిభను మాత్రం సృష్టించలేం. చిత్తశుద్ధితో, వైనతనంతో నాటక కళలో కృషిచేసి అభివృద్ధిపొంద సంకల్పించుకున్న వారికి ఇంతసహాయం చేస్తా అంతే.

కళకోసం సర్వమూ అర్పించాలి

కిన్నెర : నాకు నాటక కళ అంటే మహా యిష్టం. నాకు సాయం చెయ్యండి.

నేను : యిష్టముంటే చాలదు. అసలు నాటక కళ అంటే యిష్టం లేనివెవరికి ? నాటక కళకి జీవితమంతా అంకితం చెయ్యాలి, ధారపొయ్యాలి. మనసంతా దానిమీదేలగ్నం చెయ్యాలి. నాటక కళకోసం సర్వమూ పరిత్యజించాలి. అష్టకష్టాలు పడాలి. అన్నిటికన్నా ముఖ్యం ప్రతిఫలాపేక్షలేకుండా నిస్వార్థమనే అర్థించాలి.

కిన్నెర : అర్థమైంది. స్కూలు నాటకాల్లో చాలా వేషాలు వేశా. నాటక కళారాధన కష్టాలు తెచ్చిపెడుతుందని నాకు తెలుసు. నాకేం భయం లేదు. వేషంవేసే అవకాశం చిక్కాలేగాని నేనెంతైనా సిద్ధమే.

నేను : వేషంవేసే అవకాశంచిక్కదనుకో?

కిన్నెర : యెందుకని?

నేను : నీకు ప్రతిభలేదని వారు భావించవచ్చు.

కిన్నెర : నేను స్కూలు నాటకాల్లో వేషం వేశా.

నేను : ఏం వేషం?

కిన్నెర : బాహుకుడి వేషం. చూచినవాళ్లంతా నావేషం బావుందని మెచ్చుకున్నారు. ముఖ్యంగా మా మాస్టారూ, మా అత్తయ్యా నా వేషం అద్భుతంగా వుందన్నారు. నాకు మంచి ప్రతిభ వుందని కూడా అన్నారు.

నేను : బావుందన్న వాళ్ళని విమర్శించడానికి కాదుగాని వాళ్ళంతా నాటక కళా కోవిదులేనా ?

కిన్నెర : మామాస్టారు ఉద్దండుడు. బాహుకుడి వేషం వేయటంలో నా కెంతో సాయపడ్డారు. నాటక కళలో నిధి.

నేను : సరే. మీ అత్తయ్య ?

కిన్నెర : మా అత్తయ్య బళ్ళారి రాఘవాచారి నాటకాలు చాలా చూసింది.

నేను : సరే బావుంది. మీమాస్టారు బాహుకుడు పార్టులో "అగ్నులారా! నను దహింపుడు" అనే మాటలు చెబుతూ యెలా యాక్ట చెయ్యమన్నాడు ?

కిన్నెర : యిప్పుడు మీ ముందు యాక్టుజేసి చూపమంటారా ?

కవిభావమును మననం చేసుకోవడం

నేను : అక్కర్లా. ఆమాటను ఉచ్చరించటం యెలా అభ్యసించావ్ ? అక్కడ నువు సాధించదలచిన ఆశయమేమిటి ?

కిన్నెర : యిలా, పాదాలు రెండూ దగ్గిర సాపెట్టి, కొంచెం ముందుకు వంగి తలా, చేతులూ పైకెత్తి, గుప్పిళ్ళు బిగించి వూపుతూ నిట్టూర్పువిడిచి విధిని దూరుతున్నట్టు "అగ్నులారా ! నను దహింపుడు" అని బిగ్గరగా అనాలి.

నేను : మంచిది. బాహుక పాత్రను నీవెలా అర్థం చేసుకున్నదీ, నీకెంత ప్రతిభ వున్నదీ తెలుసుకోటానికి యీ మాత్రంచాలు. యింకోటి మొదట విధిని దూరుతున్నట్టు తర్వాత విధిని దూరకుండా మామూలుగా యాక్ట చెయ్యి. దాని భావంమాత్రం వ్యక్తపరుస్తే చాలు.

[ఆమె ఆక్టేసేపు ఆలోచించలేదు. విధిని దూరటానికి అలవాటు పడిపోయింది.]

కిన్నెర : విధిని దూషించేటప్పుడు యిలా : "అగ్ను... లా ... రా ! నను...ద...హిం...చుడు."

[కిన్నెర విధిని దూషిస్తున్నట్లు నటించాలని ప్రయత్నించింది. కిటికీలోంచి చూశా. ఆకాశం ఆసెను చూసి నవ్వుతున్నట్టనిపించింది. నాకూ నవ్వు వచ్చింది.]

విధిని దూరకుండా యింకోవిధంగా తోచడంలా...సరేయిది వినండి...

[ఆమె కంగారుపడి మాటలు మింగుతూ తొందర తొందరగా]

"అగ్నులారా ! ననుదహింపుడు"

[పూర్తిగా కంగారు పడిపోయింది. చేతిలో సంచిని నలిపి పారేస్తోంది. విరామం]

నేను : ఊ...నువు యుపతివి. విధిని దూరేముందు ఒక్కనిమిషమైనా తటపటాయించావా ? ఆ మాటల్లోని అంతర్గత భావాన్ని వెల్లడించడానికి ప్రయాస లేకుండా సహజధోరణిలో వుచ్చరించలేకపోయావు. సరిగమలు రాకుండానే త్యాగరాజకృతి పాడదామనుకున్నావు. ముఖం చిట్లించుకున్నావు. కవిభావాన్ని, అనంతవుద్వేగాన్ని భిన్నాభిన్నం చేశావ్. సాహితీవేత్త కుండవలసిన ప్రాథమిక లక్షణం యితరుల భావాలను, ఉద్దేశాలను, మాటలను క్రమబద్ధంగా వ్యక్తీకరించే శక్తి నీకులేదు. నాటకాల్లో వేషాలువేసి ప్రయోజనమేమిటి? నాటక కళ అనే భావాన్నే నాశనం చేశావు.

[విరామం. ఆమె నాకేసి మరణశిక్ష విధింపబడిన నిర్దోషి చూసినట్టు చూసింది. చేతిసంచి కిందపడిపోయింది]

అతి ప్రధాన లక్షణాలు

కిన్నెర : అయితే యిక నేను వేషాలు వేయడానికి పనికిరానంటారా?

నేను : పనికిరావన్నా ననుకో !

[విరామం. కిన్నెర కళ్ళల్లో భావం మారింది. నా హృదయంలోకి సూటిగా చూసింది. నేను వేళాకోళమాడడం లేదని గ్రహించింది. పళ్ళు కొరుక్కుని మనోవేదనను కప్పిపుచ్చాలని యత్నించింది. కాని ప్రయోజనం లేకపోయింది. పెద్ద కన్నీటిబొట్టొకటి ఒలికింది. ఆ కన్నీటిబొట్టు నా హృదయాన్ని కదిలించివేసింది. ఆమె తట్టుకుని మంద స్వరంలో అంది]

కిన్నెర : అయితేనేం నేనువేషాలు వేసితీరాలి. యింకోదారిలేదు.

[నాహృదయం ద్రవించింది]

నేను : సరే ఒక్కవిషయం. యీ ఒక్కనిముషంలో నువుచూపిన హావభావాలు నాటకకళకే అలంకారాలు. నాటకరంగంమీద నీ భావి అభివృద్ధి సూచకాలు. ఈక్షణంలో నువునిజంగా బాధపడ్డావు. రసానుభూతి పొందావు. ఈ రెండూ యేకళకైనా - ముఖ్యంగా నాటకకళకి-అతిప్రధానమైనవి. ఇంత బాధపడితేనే గాని స్పష్టించవంలో వుండే ఆనందం - కళాసృష్టిలోవుండే ఆనందం పొందలేవు. అందుకని ఇప్పటినించీ మనిద్దరంకలిసి నాటకరంగంలో కృషి చేద్దాం.

నీ శక్తికి మించని ఒక చిన్న విషయం తీసుకుని దానికి నాస్థపిక, కళారూపమిద్దాం. నాటకరంగంమీద నీ పురోభివృద్ధిలో యిది మొదటి మెట్టుగా ఉపయోగపడుతుంది.

[కిన్నెర మాయమైపోయింది. ఆమె పెదవులపై మందహాసం లాడుతుంది.]

వాతావరణ పరిజ్ఞానం - ఏకాగ్రత

నేను : యెవరన్నా తన పనిలో నిమగ్నమై వుండగా చూశావా ? వందలకొలది ప్రాణులకి బాధ్యత వహించే మైనానికున్నిగానీ, భూతదృష్టంలోంచి చూస్తూపరిశోధించే జీవశాస్త్రజ్ఞుణ్ణిగానీ, క్లిష్టమైన వంతెన నిర్మించడానికి ప్లాను లు దగ్గిర పెట్టుకుని పని చేసే ఇంజనీరునుగాని, లేకపోతే ఒక పాత్రకు రసవ్యాఖ్యానం చేస్తున్న ఒక మహానటుణ్ణి 'సంగు' లో నించి కాస్త చూశావా ?

కిన్నెర : బళ్ళారి రాఘవాచారి అభినయాలు అద్భుతంగా వుండేవి. యీ మాట నేను నమ్మలేకపోతున్నాను.

నేను : అలాచూస్తుంటే నీకేమి అనిపించింది ?

కిన్నెర : రాఘవాచారి అభినయం అద్భుతంగా వుండి.

నేను : యింకా ?

కిన్నెర : నేను వింగులో వున్నానని పరిజ్ఞానమే అతనికి లేదు.

నేను : అదే, అదే అతి ప్రధానమైన విషయం. నువు వున్నావనే పరిజ్ఞానమేకాదు, చుట్టూ జనం వున్నారనే పరిజ్ఞానం కూడా అతనికిలేదు. వైమానికునిలా, జీవశాస్త్రజ్ఞునిలాగా, యింజనీరు లాగా అతను ఏకాగ్రచిత్తంతో నటిస్తున్నాడు. ఈ ముక్క ఏకాగ్రత అన్ని కళలకు, ముఖ్యంగా నాటక కళకు ప్రాణం. "ఒకే ఒకనిర్దిష్ట విషయం మీద మనో, మేధాశక్తులను లగ్నంచేసి మన కిష్టమైనంత వరకు మన శరీరం తట్టుకో కలిగినంత వరకు మన

శ్రీనివాసచక్రవర్తి

మను నిలుపగలిగినట్లు చేసే గుణమే ఏకాగ్రత".

ఒకజాలరిని యెరుగున్నా. అతను ఒకమాటు పెద్ద తుపానులో తెడ్డుచేత బట్టి మనసునంతా పడవ నడపడం మీదనే కేంద్రీకరించి 48 గంటలుపడవ నడిపాడు. ఒడ్డు చేరిందాకా శరీరాన్ని అదుపులో పెట్టుకున్నాడు. తర్వాత స్పృహ తప్పింది. ఈ శక్తి, నిను నీవు అదుపులో పెట్టుకునే శక్తి, ప్రతి సృజనాత్మక కళాకారునికీ ప్రాథమిక లక్షణం. ఈ లక్షణాన్ని నీ అంతరంగంలో కనుగొనాలి. పూర్తిగా అభివృద్ధిపరచుకోవాలి.

కిన్నెర : అభివృద్ధి పరచుకోటం ఎలా ?

నేను : చెప్తా తొందరపడకు. నాటక కళకు ప్రత్యేకమైన ఏకాగ్రత గావాలి. వైమానికునికి దిక్సూచి, జీవశాస్త్రజ్ఞుడికి భూత అద్దం, ఇంజనీరుకి ప్లానులు. ఇవన్నీ ఏకాగ్రతకు సృష్టికి కావలసిన బాహ్యదృగ్గోచర విషయాలు. వారికి సాధించాల్సిన భౌతిక లక్ష్యంవుంది. శక్తివంతా దానిమీద వారు కేంద్రీకరిస్తారు. అలాగే శిల్పి చిత్రకారుడు, కవి, కాని నటుని విషయంవేరు. అతనిఏకాగ్రతకు లక్ష్యం ఏదోచెప్పు?

కిన్నెర : అతను ధరించేపాత్ర.

నేను : అ - అభ్యసించేదా కానే. అభ్యసనంచేసి, రిహార్సలుచేసింతర్వాత నటుడు కళాసృష్టి ప్రారంభిస్తాడు. యింకోవిధంగా చెప్పాలంటే మొదట అన్వేషిస్తూ సృష్టిస్తాడు. తర్వాత మొదటి బహిరంగప్రదర్శనంలో నిర్మాణాత్మకంగా సృష్టిస్తాడు. యిక అభినయమంటే యేమిటి?

అభినయమంటే ఏమిటి?

కిన్నెర : అభినయం! నటించటం... యేమిటో నాకు తెలీదు.

నేను : అభినయమంటే యేమిటో తెలుసుకోవడానే నీ జీవితమంతా దానికి అంకితమిద్దామనుకున్నావా?"

"నాటక కళద్వారా జన్మించుతున్న మానవ హృదయజీవనమే అభినయం.

సృజనాత్మకరంగంలోనినటునిఏకాగ్రతకులక్ష్యంమానవహృదయం.అతని కృషి మొట్ట మొదటి దశలో, అనగా అన్వేషణలో ఏకాగ్రతకు వస్తువు. ఆపని హృదయం, అతనిచుట్టూ వుండే స్త్రీ పురుషుల హృదయాలు. తర్వాత నిర్మాణాత్మకదశలో ఏకాగ్రతకు వస్తువు అతని హృదయం మాత్రమే. అంటే, భౌతికంగా దృగ్గోచరం కానిదానిమీద, లోతు చూపులు పరపితేనేగాని నీలో గోచరించని దానిమీద, అమిత ఉద్వేగ, ఆంతరంగిక పోరాట సన్నివేశాలలో జీవితంలో ద్యోతకమయే దానిమీద, మనసును కేంద్రీకరించటం యెలాగో తెలుసుకోవాలి. ఇంకోవిధంగా చెప్పాలంటే, లేని ఉద్వేగాలను సృష్టించుకనో, ఊహించుకనో వాటిమీద మనసును కేంద్రీకరించాలి.

కిన్నెర : లేని ఉద్వేగాల మీద కేంద్రీకరించడం యెలా ? అసలు ప్రారంభించడం యెలా ?

సరియైన ప్రతి చలనం

నేను : సరిగమల దగ్గరనుంచీ ప్రారంభించాలి. సంగీతానికి సరిగమలలాగానే మనకి పంచేంద్రియాలు.కన్ను, ముక్కు, చెవి, స్పర్శ, త్వాగయ్య కృతికీ సరిగమలాలాగానే యివి మనకి సాధనాలు. వీటిని నీ గుప్పిటలో పెట్టుకోవడమెలాగో నేర్చుకో. నీ పంచేంద్రియాల మీదా నీ మనసంతా కేంద్రీకరించి కృత్రిమంగా వాటిచేత పని చేయించటం, వాటికి వివిధ సమస్యలను యిచ్చి పరిష్కార మార్గాలను సృష్టించడటం నేర్చుకో.

కిన్నెర : మీ వుద్దేశం నాకు వినడం యెలాగో కూడా తెలీదనా ?

నేను : జీవితంలో తెలిసి వుండచ్చు ప్రకృతి నీకు నేర్పింది బహుకొద్ది.

కిన్నెర : (ధైర్యంగా, చాలెంజి చేస్తున్నట్టు) ఊహుం - స్టేజీ మీద కూడా తెలుసు.

నేను : అలాగేం ? సరే చూద్దాం. కూర్చున్న పళంగా, ఆ మూల ఒక ఎలక గోడ గీకు తోందని వూహించుకుని వినడం అభినయించు.

కిన్నెర : ప్రేక్షకులు యేరీ ?

నేను : ప్రేక్షకులంగాడవనీకెందుకు? నీవేమం చూద్దామని ప్రేక్షకులు ఇంకా

(మిగతా 6వ పేజీలో)

చర్చిల్ సామ్రాజ్యవాద విధానాలకు భారతదేశం పాచిక కారాదు

క్రాస్‌రోడ్సు పత్రికసంపాదకీయం

ఎలిజబెత్ రాణి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనే టందుకు లండన్‌లో జరుగబోతున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశాలకు హాజరయేటందుకు, భారతదేశ ప్రధాని నెహ్రూ, ఢిల్లీనుంచి లండన్‌కు పయనమయ్యారు.

పట్టాభిషేక మహోత్సవంలో తాను పాల్గొనడం కేవలం రాజకీయ లాంఛనమని నెహ్రూ ప్రకటించి, అలాగ పాల్గొనరాదనే ప్రజల అభిప్రాయాన్ని తాను త్రోసిపుచ్చినప్పటికీ లండన్‌లో జరుగబోతున్న కామన్వెల్తు ప్రతినిధుల సమావేశంలో తాను పాల్గొనడాన్ని అంత తేలికగా త్రోసిపుచ్చలేమని. ఏమీ అంటే ఈ సమావేశాలలో జరుగబోయే చర్చలు నిగ్గులూలు అంతసులభంగా నిరాకరింపతగినవి మాత్రంకావు.

దుర్దినం నాంది

అతి త్వరలోనే ప్రధానమైన అగ్రరాజ్యత్రయ సమావేశం, బెర్ముడాలో జరుగబోతున్నది. బెర్ముడాలో సమావేశమవుతున్న మూడు సామ్రాజ్యవాద దేశాలు, తెరమరుగైనయుద్ధ రక్షస్తో ఏవిధంగా ఏమరతులతో నియమాలతో సంప్రదింప వలెననే విషయాన్ని చర్చించ బోతున్నవి. తమ నిగ్గులూలను సోవియట్లు రష్యాపై రుద్ద ప్రయత్నించే కుట్రతో ఈ బెర్ముడా సమావేశం ప్రయత్నం. అట్టి బెర్ముడా సమావేశానికి యిప్పుడు లండన్‌లో జరుగబోతున్న కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశం ఒక నాంది, ఒక ప్రస్తావన.

బ్రిటన్ మమ్మంతు ఏ యే విధానాలను అనుసరించ దలచుకున్నదో ఆ విధానాలన్నిటికి, కామన్వెల్తు రాజ్యాలను, వాటితోపాటు భారతదేశాన్ని "బజాయ్, బాగు" అని అంగీకరింపజేసి, బ్రిటిషు సామ్రాజ్యవాదం, తనమాటను చెల్లింపుకో జూస్తున్నది.అంటే ఇప్పుడు జరుగుతున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశం, బ్రిటిష్ సామ్రాజ్యవాదాని లోపాలు వాటికగా దాపడేయగపడుతున్నది

పెట్టుబడిదారీ ప్రపంచపు ఆర్థిక పరిస్థితిని సంస్థాగతంగాను, తమ కామన్వెల్తు దేశాల ఆర్థిక స్థితిని ప్రత్యేకంగాను, ఈ కామన్వెల్తు రాజ్యాల సమావేశంలోని ప్రధానులు చర్చించ బోతున్నారు'

గత కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశంలోవలెనే ఇప్పుడు కూడా బ్రిటన్‌ను ఆర్థిక సంక్షోభంనుంచి ఉద్ధరించే ఒక కార్యక్రమం రూపొందింపబడుతుంది. బ్రిటిష్ ఫైనాన్స్ కేపిటలిస్టులను, ఆర్థిక కల్లోల పరిస్థితులనుండి తప్పించేందుకు, కామన్వెల్తు దేశాలతో బాటు భారతదేశం తనవంతును చెల్లిస్తూ ఓవిధానాన్ని తయారుచేసి ఆవిధానాన్ని అమెరికా ముందువుంచబోతున్నారు.

శ్రేయోదాయం కాదు

ఇటువంటి సమావేశాలలో పాల్గొనడం ఏ విధంగా ఆలోచించినప్పటికీ, మనకు మాత్రం శ్రేయోదాయకం కానే కాదు. ఈ సమావేశంలో పాల్గొనడం వలన భారతదేశ జాతీయ స్వాతంత్ర్యానికీ, దేశ భద్రతకు, ఆర్థిక విధానాలకు, అంతర్జాతీయ సంబంధాలకు ప్రమాదం వాటిల్లు తున్నది.

కామన్వెల్తులో వుండడం వలన, భారత దేశానికి ఏ విధంగాను బంధనాలు తగిలించబడవని నెహ్రూ ఎన్నిసార్లు ఎంత చెపినప్పటికీ ఇటువంటి సమావేశంలో చేయబడిన నిర్ణయాలు తప్పక భారతదేశ భవిష్యత్తుకు, మనుగడకు అతిప్రమాదకరాలు చర్చిల్ నాయకత్వాన చేయబడబోతున్న అంతర్జాతీయ రాజకీయ విధానాలకు మన భారతదేశం అంగీకరించడం నుంచే, భారతదేశ సామాన్య ప్రజా శ్రేయస్సుకు, తటస్థ వలసదేశ ప్రజలకు ఎంతయో హానికరములో వేరే చెప్పనక్కరలేదు.

ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించుటకు, అగ్రరాజ్యాలు నాలుగు ఒకసారి సమావేశమై చర్చించుకుని సంప్రదింపులు ప్రారంభించ వలెననే చర్చలు సూచనకు, ప్రపంచ ప్రజలు, శాంతికాముక ప్రజలు ఎంతో హర్షాన్ని ప్రకటించినారు. అయితే, చర్చిల్ మేము అవలంభిస్తున్న వైఖరికాలనీతి మాత్రం, సామ్రాజ్యవాద విధానంలోనే వున్నదనే నిదర్శనాన్ని ప్రపంచ ప్రజలు మరిచి పోలేదు.

మలయా, కెన్యా, ఇరాన్, ఈజిప్టు తదితర దేశాలలో కొనసాగింపబడుతున్న చర్చిల్ సామ్రాజ్యవాద విధానానికీ, భారతదేశ ప్రజలకూ యెట్టి సంబంధం లేనేలేదు. ప్రస్త

ముప్పుందు అమెరికా ఆడబోయే కపటనాటకానికి బెర్మూడా సమావేశమొక రిహార్సల్

ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులలోనున్న ఉద్రిక్తతను యుద్ధ వాతావరణాన్ని తొలగించేందుకై నాలుగు అగ్ర రాజ్యాల నాయకులు ఒకసారి సమావేశం కావలెనని ఇటీవల చర్చిల్ కావించిన సూచన, అమెరికన్ పరిపాలకవర్గాల వారి కడుపుమంటకు కారణమయింది. సోవియట్ రష్యాను వేరు చేసి, ముందు తమకూ బ్రిటన్‌కూ గల విభేదాలను సరిచేసుకుని, ప్రపంచ సమస్యలవల్ల తమకు లాభించే నిర్ణయాలను కావించుకుని, ఆ నిర్ణయాలను సోవియట్ రష్యాపై రుద్దవలెననే దుశ్చింతతో బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా దేశాల నాయకుల సమావేశం బెర్మూడాలో జరగవలెనని, అమెరికన్ పరిపాలకవర్గాలవారు ప్రతిపాదించారు. బెర్మూడాలో జరుగబోయే ఈ సమావేశంలోని అసలు కుట్రను శ్రీ సుధాన్సుగుప్త, తమ వ్యాసంలో బహిర్గతం చేస్తున్నారు.

బ్రిటన్‌తో తమకిక కలహం లేదని అమెరికన్ పాలకవర్గాలు ప్రకటించినట్లుంది. అందులోను బహిరంగంగా, చిన్నపిల్లలవలె చీటికీమాటికీ కజ్జాలుపెట్టుకోవడం శ్రేయోదాయకం కాదనే భావంతో, పశ్చిమ రాజ్యత్రయ సమావేశానికి ఒక ప్రతిపాదన కావించారు.

నాలుగు అగ్రరాజ్యాల వారూ, సమావేశం కావాలని ఇటీవల చర్చిల్ చేసిన ప్రతిపాదనకు, ఇప్పుడు అమెరికన్ పాలకవర్గాలు చేస్తున్న ప్రతిపాదన భిన్నమైనది. ఆ సమావేశం జరుగకుండా చేయబడిన ఒక నక్కజిత్తు. ఒక వ్యూహం! ఇది బెర్మూడాలో జరుగబోతున్నది.

బెర్మూడాలో సమావేశ సూచన

ప్రపంచ అగ్రరాజ్యాలు నాలుగు, ఒకచోట సమావేశమయి, విషయాలను చర్చించుకోవాలని చర్చిల్ చేసినసూచన ఎంతో ఆశాజనకమైనది. అతని ప్రతిపాదనలో శాంతికి దోహదపడే సూచనలున్నవి. చర్చిల్ కావించిన ప్రతిపాదనలను తాము హృదయ పూర్వకంగా బలపరుస్తున్నామని, స్వీడన్, నార్వే, డెన్మార్క్ దేశాల విదేశాంగ మంత్రులు ఆస్లోనుంచి మే 19 న ప్రకటించారు. కాని చర్చిల్ ప్రసంగంమాత్రం, అమెరికన్ పాలకవర్గాలలో ఒక సంచలనం కలిగించి, వారికది క్రోధహేతువయింది. పశ్చిమ ప్రపంచానికి నాయకత్వం వహించాలనే రాజకీయపు పెత్తుగడ, బ్రిటన్ వేస్తున్నదని, ఆధోరణి చర్చిల్ ప్రసంగంలో వ్యక్తమవుతున్నదనీ, అమెరికన్ పాలకవర్గాలవారు భావిస్తున్నారు. ఆంగ్లో అమెరికన్ సంబంధాలలో ఇది విచ్ఛిత్తికి దారితీస్తుందనీ, దీనిని యిప్పుడే అరికట్టి, సంబంధాలను ధృఢతరం చేసుకోకపోతే ప్రమాదకరమనీ అమెరికన్ల ఊహ. ఇప్పుడే ప్రారంభమవుతున్న ఈ విభేదాలను సరిదిద్దకపోతే ముప్పుందనీ ఆంగ్లో-అమెరికన్ జట్టుకు విఘాతం కలగబోతుందని, దానిని నిలవరించుకుంటకు బెర్మూడాలో సమావేశం కావలెనని సూచిస్తున్నారు.

బ్రిటన్ అమెరికాల వైరుధ్యం

చర్చిల్ ప్రసంగం అయిన తరువాత "న్యూయార్క్ టైమ్స్" రెండు అగ్రరాజ్యాల సమావేశం అతిత్వరలో జరుగవలెనని, అదేపనిగ ప్రచారం సాగించింది. న్యూయార్క్ టైమ్స్ పత్రిక, అమెరికన్ పాలకవర్గాల గొంతుకను ప్రతిధ్వనిస్తుంది. అది వారి అనధికార పత్రిక.

మే 17 వ తేదీన న్యూయార్క్ టైమ్స్ విలేఖరి వాషింగ్టన్‌నుండి ఇలా వ్రాశాడు:

"మూడు అగ్రరాజ్యాల సమావేశానికి, తన సమయం వచ్చినదని చర్చిల్ తన ప్రసంగంతో అమెరికావారికి నచ్చి చెప్పకోలేకపోవచ్చును; కాని రెండు రాజ్యాలు వెన్వెంటనే సమావేశం కాదగిన సమయ మాసన్నమైనదని మాత్రం, చర్చిల్ ప్రసంగం వ్యక్తం చేస్తున్నది. బ్రిటన్-అమెరికాలు తెలివిగా శాంతి పడంబడిన చేసుకోవడం జరుగనిదే కమ్యూనిస్టులతో అని ఒక ఒడంబడికను చేసుకోగలవనేమాట వాస్తవం."

అట్లాంటిక్ రాజ్యాల నాయకత్వం విషయంలో ఎవరిది ప్రాధాన్యత అనే సమస్యపై బ్రిటన్, అమెరికాలమధ్య పొర పొచ్చములు పుట్టినవి. వైనాభివృత్త కమ్యూనిస్టు ప్రపంచంతో ఒడంబడికి బ్రిటన్-అమెరికాలమధ్య ఉండవలసిన రాజకీయ సంబంధాల విషయంలో ఈ రెండు దేశాలకుమధ్య కలతలు పుట్టినవి."

అమెరికావారి స్నేహితులకు దగులు

ఈ అసంతృప్తి తప్పనిసరి. ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమయినది మొదలు, బ్రిటన్‌కు రక్షణ వ్యయం అధికం కాసాగింది. డిఫెన్స్ బడ్జెటును తగ్గించవలెనని బ్రిటన్‌లోని ప్రజలు కోరుతుండడంవలన, వ్యయం అధికమవుతూ వుండడంవలన, బ్రిటిష్ ప్రభుత్వానికిది ఒక సమస్యగా తయారయింది. ఇది తగ్గించుకోవలెనంటే యుద్ధ తీవ్రత తగ్గిపోవాలి.

"సహాయం కాదు; వర్తకం" అనేది బ్రిటన్ కోరుతున్న వ్యవహారం; వర్తక సంబంధాల వలన తమ అభివృద్ధి బాగుపడుతుందని వారి నమ్మకం. కాని ఎగుమతుల మార్కెట్లలో, అమెరికా సహాయంతో వ్యాపారం సాగిస్తున్న జపాన్, జర్మనీల ఉత్థానానికి, బ్రిటన్ తట్టుకోలేక పోతున్నది. ఇది సరిపడాలంటే, ఇప్పుడున్న యుద్ధ వాతావరణ తీవ్రత తగ్గాలి.

బ్రిటన్ ఇలా కోరడమనేది, అమెరికన్ పాలకవర్గాలలో అసంతృప్తికి హేతువయింది. బ్రిటన్‌పై, వారికి విశ్వాసం సన్నగిల్లింది.

మే 21 వ తేదీన, లిప్‌మాన్ అనే అతను ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నాడు; ఇతను ఫ్రాన్సిస్ హోవర్‌కు మద్దతుదారుడు. రోమ్, పారిస్ మొదలైన ముఖ్యపట్టణాలలో పర్యటించి అతను చేసిన ప్రకటన యిది:

"త్వరత్వరగా అమెరికన్ పలుకుబడి సన్నగిలిపోతోంది. ఫ్రాన్సిస్ హోవర్ పరిపాలన అనిశ్చిత విధానం దీనికి కారణం. మనకు అత్యంతాప్తులైన ఎంతో అనుభవంగల, సమ్మదగిన, ప్రాణ స్నేహితులలో, దిగులూ, భయమూ జనిస్తున్నది.

అమెరికన్ ప్రభుత్వం విదేశ తమకు గల విశ్వాసం నానాటికీ తగ్గిపోతున్నదనీ, ఇది అమెరికన్ పాలకవర్గ యుద్ధోన్మాదానికి తోడ్పడే నాయకులనీ, ఆ రంగు వలలు ఇంకా విషయమైనవి లేకు బ్రాంతులకు ప్రజలు వలలోపడి, విదేశాలలోవారు స్నేహితులు, హెచ్చిస్తున్నారు.

ఈ పరిస్థితులలో బెర్మూడా సమావేశం జరుగబోతున్నది, మనం జ్ఞాపకం పెట్టుకుని దానిని చర్చించాలి; సెనేటర్ నాన్‌లాండ్ అనే ప్రముఖుడు సమావేశాన్ని హర్షిస్తూ "యూరోపు, ఆసియా సమస్యలపట్ల విభిన్నాభిప్రాయాలు ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలకు గలవు. అవి చర్చించుకోనిదే మొదట, రష్యాను విలిచి ఈమూడు దేశాలూ, ఆసమస్యలను చర్చించరాదు. రష్యాతో చర్చించేముందు, ఈమూడు రాజ్యాలు ఒక అభిప్రాయానికి రావడము మంచిది"

సోవియట్ రష్యాను వేరు చేసి, ముందు తమలోతాము ఒక ఒడంబడిక కుదుర్చి, ఆ ఒడంబడికను రష్యా నెత్తిన రుద్ది, కపటనాటకమాడేటందుకు అమెరికా ఈ బెర్మూడా సమావేశాన్ని ప్రతిపాదించింది. ముందు తాము ఆడబోయే కపటనాటకానికి బెర్మూడా సమావేశమొక రిహార్సల్.

రూటర్ వార్త ప్రకారం, చర్చిల్ కావించిన ప్రతిపాదనపట్ల అమెరికన్ పరిపాలక వర్గాలు ఎంతో ఆశ్చర్యాన్ని ప్రకటించాయి. బెర్మూడా సమావేశంలో అగ్రరాజ్యత్రయ నిర్ణయాలు, సోవియట్ రష్యాను బాధించేటట్లుగా వుంటాయి. సోవియట్ నాయకులతో సమావేశానికి అమెరికన్ ప్రభుత్వం కొన్ని నియమాలను విధించబోతున్నదట; ఆ నియమాలను పాటించినట్లయితేనే, నాలుగు అగ్రరాజ్యాల సమావేశం జరిగే అవకాశమున్నదట!

అమెరికన్ ప్రభుత్వ కుట్ర

అయితే ఏమిటా నిబంధనలు? డల్లెస్, వీటిని స్పష్టం చేయనేచేశాడు. న్యూఢిల్లీలో మే 22 న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, సోవియట్‌తో చర్చించవలెననేచర్చిల్ ప్రతిపాదనపై నీళ్ళు చల్లుతూ, "ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులలో ఉన్న ఉద్రిక్తతను యుద్ధ వాతావరణాన్ని తొలగించేందుకై నాలుగు అగ్రరాజ్యాల నాయకులు ఒకసారి సమావేశం కావలెనని ఇటీవల చర్చిల్ కావించిన సూచన, అమెరికన్ పరిపాలకవర్గాల వారి కడుపుమంటకు కారణమయింది. సోవియట్ రష్యాను వేరు చేసి, ముందు తమకూ బ్రిటన్‌కూ గల విభేదాలను సరిచేసుకుని, ప్రపంచ సమస్యలవల్ల తమకు లాభించే నిర్ణయాలను కావించుకుని, ఆ నిర్ణయాలను సోవియట్ రష్యాపై రుద్దవలెననే దుశ్చింతతో బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా దేశాల నాయకుల సమావేశం బెర్మూడాలో జరగవలెనని, అమెరికన్ పరిపాలకవర్గాలవారు ప్రతిపాదించారు. బెర్మూడాలో జరుగబోయే ఈ సమావేశంలోని అసలు కుట్రను శ్రీ సుధాన్సుగుప్త, తమ వ్యాసంలో బహిర్గతం చేస్తున్నారు.

బ్రిటన్‌తో తమకిక కలహం లేదని అమెరికన్ పాలకవర్గాలు ప్రకటించినట్లుంది. అందులోను బహిరంగంగా, చిన్నపిల్లలవలె చీటికీమాటికీ కజ్జాలుపెట్టుకోవడం శ్రేయోదాయకం కాదనే భావంతో, పశ్చిమ రాజ్యత్రయ సమావేశానికి ఒక ప్రతిపాదన కావించారు.

నాలుగు అగ్రరాజ్యాల వారూ, సమావేశం కావాలని ఇటీవల చర్చిల్ చేసిన ప్రతిపాదనకు, ఇప్పుడు అమెరికన్ పాలకవర్గాలు చేస్తున్న ప్రతిపాదన భిన్నమైనది. ఆ సమావేశం జరుగకుండా చేయబడిన ఒక నక్కజిత్తు. ఒక వ్యూహం! ఇది బెర్మూడాలో జరుగబోతున్నది.

బెర్మూడాలో సమావేశ సూచన

ప్రపంచ అగ్రరాజ్యాలు నాలుగు, ఒకచోట సమావేశమయి, విషయాలను చర్చించుకోవాలని చర్చిల్ చేసినసూచన ఎంతో ఆశాజనకమైనది. అతని ప్రతిపాదనలో శాంతికి దోహదపడే సూచనలున్నవి. చర్చిల్ కావించిన ప్రతిపాదనలను తాము హృదయ పూర్వకంగా బలపరుస్తున్నామని, స్వీడన్, నార్వే, డెన్మార్క్ దేశాల విదేశాంగ మంత్రులు ఆస్లోనుంచి మే 19 న ప్రకటించారు. కాని చర్చిల్ ప్రసంగంమాత్రం, అమెరికన్ పాలకవర్గాలలో ఒక సంచలనం కలిగించి, వారికది క్రోధహేతువయింది. పశ్చిమ ప్రపంచానికి నాయకత్వం వహించాలనే రాజకీయపు పెత్తుగడ, బ్రిటన్ వేస్తున్నదని, ఆధోరణి చర్చిల్ ప్రసంగంలో వ్యక్తమవుతున్నదనీ, అమెరికన్ పాలకవర్గాలవారు భావిస్తున్నారు. ఆంగ్లో అమెరికన్ సంబంధాలలో ఇది విచ్ఛిత్తికి దారితీస్తుందనీ, దీనిని యిప్పుడే అరికట్టి, సంబంధాలను ధృఢతరం చేసుకోకపోతే ప్రమాదకరమనీ అమెరికన్ల ఊహ. ఇప్పుడే ప్రారంభమవుతున్న ఈ విభేదాలను సరిదిద్దకపోతే ముప్పుందనీ ఆంగ్లో-అమెరికన్ జట్టుకు విఘాతం కలగబోతుందని, దానిని నిలవరించుకుంటకు బెర్మూడాలో సమావేశం కావలెనని సూచిస్తున్నారు.

బ్రిటన్ అమెరికాల వైరుధ్యం

చర్చిల్ ప్రసంగం అయిన తరువాత "న్యూయార్క్ టైమ్స్" రెండు అగ్రరాజ్యాల సమావేశం అతిత్వరలో జరుగవలెనని, అదేపనిగ ప్రచారం సాగించింది. న్యూయార్క్ టైమ్స్ పత్రిక, అమెరికన్ పాలకవర్గాల గొంతుకను ప్రతిధ్వనిస్తుంది. అది వారి అనధికార పత్రిక.

మే 17 వ తేదీన న్యూయార్క్ టైమ్స్ విలేఖరి వాషింగ్టన్‌నుండి ఇలా వ్రాశాడు:

"మూడు అగ్రరాజ్యాల సమావేశానికి, తన సమయం వచ్చినదని చర్చిల్ తన ప్రసంగంతో అమెరికావారికి నచ్చి చెప్పకోలేకపోవచ్చును; కాని రెండు రాజ్యాలు వెన్వెంటనే సమావేశం కాదగిన సమయ మాసన్నమైనదని మాత్రం, చర్చిల్ ప్రసంగం వ్యక్తం చేస్తున్నది. బ్రిటన్-అమెరికాలు తెలివిగా శాంతి పడంబడిన చేసుకోవడం జరుగనిదే కమ్యూనిస్టులతో అని ఒక ఒడంబడికను చేసుకోగలవనేమాట వాస్తవం."

అట్లాంటిక్ రాజ్యాల నాయకత్వం విషయంలో ఎవరిది ప్రాధాన్యత అనే సమస్యపై బ్రిటన్, అమెరికాలమధ్య పొర పొచ్చములు పుట్టినవి. వైనాభివృత్త కమ్యూనిస్టు ప్రపంచంతో ఒడంబడికి బ్రిటన్-అమెరికాలమధ్య ఉండవలసిన రాజకీయ సంబంధాల విషయంలో ఈ రెండు దేశాలకుమధ్య కలతలు పుట్టినవి."

అమెరికావారి స్నేహితులకు దగులు

ఈ అసంతృప్తి తప్పనిసరి. ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమయినది మొదలు, బ్రిటన్‌కు రక్షణ వ్యయం అధికం కాసాగింది. డిఫెన్స్ బడ్జెటును తగ్గించవలెనని బ్రిటన్‌లోని ప్రజలు కోరుతుండడంవలన, వ్యయం అధికమవుతూ వుండడంవలన, బ్రిటిష్ ప్రభుత్వానికిది ఒక సమస్యగా తయారయింది. ఇది తగ్గించుకోవలెనంటే యుద్ధ తీవ్రత తగ్గిపోవాలి.

"సహాయం కాదు; వర్తకం" అనేది బ్రిటన్ కోరుతున్న వ్యవహారం; వర్తక సంబంధాల వలన తమ అభివృద్ధి బాగుపడుతుందని వారి నమ్మకం. కాని ఎగుమతుల మార్కెట్లలో, అమెరికా సహాయంతో వ్యాపారం సాగిస్తున్న జపాన్, జర్మనీల ఉత్థానానికి, బ్రిటన్ తట్టుకోలేక పోతున్నది. ఇది సరిపడాలంటే, ఇప్పుడున్న యుద్ధ వాతావరణ తీవ్రత తగ్గాలి.

బ్రిటన్ ఇలా కోరడమనేది, అమెరికన్ పాలకవర్గాలలో అసంతృప్తికి హేతువయింది. బ్రిటన్‌పై, వారికి విశ్వాసం సన్నగిల్లింది.

మే 21 వ తేదీన, లిప్‌మాన్ అనే అతను ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నాడు; ఇతను ఫ్రాన్సిస్ హోవర్‌కు మద్దతుదారుడు. రోమ్, పారిస్ మొదలైన ముఖ్యపట్టణాలలో పర్యటించి అతను చేసిన ప్రకటన యిది:

"త్వరత్వరగా అమెరికన్ పలుకుబడి సన్నగిలిపోతోంది. ఫ్రాన్సిస్ హోవర్ పరిపాలన అనిశ్చిత విధానం దీనికి కారణం. మనకు అత్యంతాప్తులైన ఎంతో అనుభవంగల, సమ్మదగిన, ప్రాణ స్నేహితులలో, దిగులూ, భయమూ జనిస్తున్నది.

అమెరికన్ ప్రభుత్వం విదేశ తమకు గల విశ్వాసం నానాటికీ తగ్గిపోతున్నదనీ, ఇది అమెరికన్ పాలకవర్గ యుద్ధోన్మాదానికి తోడ్పడే నాయకులనీ, ఆ రంగు వలలు ఇంకా విషయమైనవి లేకు బ్రాంతులకు ప్రజలు వలలోపడి, విదేశాలోవారు స్నేహితులు, హెచ్చిస్తున్నారు.

ఈ పరిస్థితులలో బెర్మూడా సమావేశం జరుగబోతున్నది, మనం జ్ఞాపకం పెట్టుకుని దానిని చర్చించాలి; సెనేటర్ నాన్‌లాండ్ అనే ప్రముఖుడు సమావేశాన్ని హర్షిస్తూ "యూరోపు, ఆసియా సమస్యలపట్ల విభిన్నాభిప్రాయాలు ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలకు గలవు. అవి చర్చించుకోనిదే మొదట, రష్యాను విలిచి ఈమూడు దేశాలూ, ఆసమస్యలను చర్చించరాదు. రష్యాతో చర్చించేముందు, ఈమూడు రాజ్యాలు ఒక అభిప్రాయానికి రావడము మంచిది"

సోవియట్ రష్యాను వేరు చేసి, ముందు తమలోతాము ఒక ఒడంబడిక కుదుర్చి, ఆ ఒడంబడికను రష్యా నెత్తిన రుద్ది, కపటనాటకమాడేటందుకు అమెరికా ఈ బెర్మూడా సమావేశాన్ని ప్రతిపాదించింది. ముందు తాము ఆడబోయే కపటనాటకానికి బెర్మూడా సమావేశమొక రిహార్సల్.

రూటర్ వార్త ప్రకారం, చర్చిల్ కావించిన ప్రతిపాదనపట్ల అమెరికన్ పరిపాలక వర్గాలు ఎంతో ఆశ్చర్యాన్ని ప్రకటించాయి. బెర్మూడా సమావేశంలో అగ్రరాజ్యత్రయ నిర్ణయాలు, సోవియట్ రష్యాను బాధించేటట్లుగా వుంటాయి. సోవియట్ నాయకులతో సమావేశానికి అమెరికన్ ప్రభుత్వం కొన్ని నియమాలను విధించబోతున్నదట; ఆ నియమాలను పాటించినట్లయితేనే, నాలుగు అగ్రరాజ్యాల సమావేశం జరిగే అవకాశమున్నదట!

అమెరికన్ ప్రభుత్వ కుట్ర

అయితే ఏమిటా నిబంధనలు? డల్లెస్, వీటిని స్పష్టం చేయనేచేశాడు. న్యూఢిల్లీలో మే 22 న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, సోవియట్‌తో చర్చించవలెననేచర్చిల్ ప్రతిపాదనపై నీళ్ళు చల్లుతూ, "కొరియా లోను ఇండోచైనాలోను, యుద్ధాలను సోవియట్ రష్యా బలపరుస్తూ వున్నంతకాలం, ఆస్ట్రియానుండి తన సైనికదళాలను ఉపసంహరించుకోనంతకాలం, సోవియట్ రష్యాతో శాంతి సంభాషణలు ప్రారంభించేది లేదు"ని స్పష్టంచేశాడు.

బెర్మూడా సమావేశంలో తమలో తాము ఏకీభవించి నిర్ణయాలకువచ్చి ఆ నిర్ణయాలను సోవియట్ రష్యా అమలు పరచవలెనని, వీరు ఎస్తులు వేస్తారనేది తేటతెల్లం.

మైత్రికి సోవియట్ ఎప్పుడూ సంసిద్ధమే

ప్రవదా పత్రిక తన సంపాదకీయంలో ఉదాహరించినట్లు, "బెర్మూడాలో అగ్రరాజ్యత్రయ సమావేశం జరగడమంటే, తమ పాతవిధానాన్ని కొనసాగించడానికే అన్నమాట. ఆదర్శం, రాజకీయ, సాంఘిక పరిపాలనా వ్యవస్థలు అనే పేరుతో, ఒక రాజ్యానికి పోటీగా ఇంకొక రాజ్యాన్ని పెట్టి తమ పాతపద్ధతులనే సాగించవలెనని వీరి ఎస్తు."

ప్రవదా సంపాదకీయం దీనిని ఇలా వర్ణించింది: "పశ్చిమ రాజ్యాలయి నూతన కుట్ర అంతర్జాతీయ సంబంధాలను, వాతావరణాన్ని కలుషితం చేయడమే గాక, పరిస్థితులనింకా ఉద్రిక్త పరచగలదు."

అగ్రరాజ్య సమావేశం జరగవలెనని చర్చిల్ కావించిన సూచనకు హర్షము వెలిబుచ్చుతూ, 'ప్రవదా' తన సంపాదకీయంలో ఇలా ప్రకటించింది:

"శాంతి స్థాపనకు, విస్తృత ఆర్థిక, సాంస్కృతిక స్నేహసంబంధాలు వివిధ దేశాల మధ్య ఏర్పడేటందుకుగాను ప్రతిపాదింపబడే ఏ సూచనలనైనా చర్చించేటందుకు, సుహృద్భావంతో ఆలోచించేటందుకు, సంప్రతించేటందుకు, సోవియట్ యూనియన్ సదా సంసిద్ధంగావుంది. శాంతి, సుహృద్భావ పూర్వక మైత్రి వివిధ దేశాల మధ్య పెంపొందవలెననేఎట్టిప్రతిపాదనలనైనా సోవియట్ యూనియన్ మనఃపూర్వకంగా ఆహ్వానిస్తున్నది."

"ప్రపంచ భాగాలలోని యువకులకు, పుత్రులకు నా విప్లవాభి వందనాలను తెలియజేయండి. బుఖారెస్టులో జరుగనున్న ప్రపంచ యువకుల మహాసభకు తగిన సన్నాహాలను ముందేచేసుకుని, పీడితయుతులైన యువకులు ఇండియా నుండి హాజరయేట్టు చూడవలనండి. మనమంతా, ప్రపంచశాంతికోసం, సుఖప్రదమైన జీవితంకోసం, పాటుబడుతున్నాము. మన ప్రయత్నాలన్నీ ఫలోన్ముఖానికి వస్తాయి." ఈ మాటలు అన్నది రుడీపాప్రావా అనే జర్మన్ యువకుడు; నేను అతనిదగ్గరనుంచి సెలవుతీసుకుని వెళ్ళిపోతుంటే, నీడ్కోలుసమయంలో మిత్రుడు 'రుడీ' ఫారతీయ యువకులకు చెప్పమన్న మాటలివి!

నా జీవిత కథ

రుడీ వయస్సు 26 ఏళ్ళు. డ్రెస్డన్‌లోని టెక్నికల్ యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థి. ఇది జర్మనీలో కల్లా పెద్ద విశ్వవిద్యాలయం. రుడీ ఎంతో తెలివైన విద్యార్థి. సాంఘిక రాజకీయరంగంలో ఎంతో ప్రజాసేవను చేసినవాడు. జర్మనీ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రభుత్వం ఆతనికి "కారల్ మార్క్సు స్టయిపెండ్"ను యిచ్చింది. "సాంఘిక రాజకీయ విద్యారంగాలలో అభిరుచిమైన కృషిచేయడానికి, నాకుగల సమాజ జీవితమే కారణం. నేను సంఘంలో ఎంతో అవసరమైన వ్యక్తిననేభావన సృజనాత్మకకృషిచేయవలెనే ఆశయం నాకక్కడ సమిష్టిజీవితమే కలిగించింది. నాజీవితంగురించి కాస్తవివరించి చెబితే నాకృషి ఎలాగ ఫలవంతమైనదో బోధపడుతుంది.

నేను పుట్టినది ఒక కుగ్రామంలో. మాది అతిబీదకుటుంబం. ఒకభూస్వామి యింట్లో మాఅమ్మ దాసీపనికి కుదిరింది. నా 6 వ ఏటనుంచి నేనామెకుసహాయపడుతూవచ్చాను. పొద్దు పొడిచినది మొదలు, పొద్దు కూకేదాగా, నెమ్మదిరిగేటట్లు, నడుం వంగేటట్లు చాకిరీ చేయవలసిందే. జీతమంటూ? వారానికి రెండు మార్కులు. చలికాలంలో మాఇంటి నెగడు పెట్టుకుందుకైనా డబ్బులేని పేదరికం.

ఎంతకాలమని తల్లి నన్ను పోషించగలదని? 14 సంవత్సరాలు పోషించింది. ఇక బ్రతుకు భారమై, నేను వెంటనే ఇల్లు వదిలి పారిపోయాను. సామాన్లు మోసే కూలీగా, హోటల్ సర్వరుగా, అనేక వృత్తులను చేపట్టాను. కొంతకాలం పోయినతరువాత, ఒకతను "నీకు కాస్త మంచిపని చూపిస్తాను" రమ్మన్నాడు. వెళ్లాను. ఒక ఆయుధాల ఫ్యాక్టరీలో కూలీగా కుదురుకున్నాను. 3 సం॥ ల అనుభవంతో కాస్తవైపుణ్యం సంపాదించాను. అయితే ఈ 3 సం॥ లలోనూ, ప్రతిరోజూ ఉదయము, సాయంత్రమూ ఒకే మాటమాను బోధింపబడేది. "జర్మన్‌లది గొప్పజాతి. సాంస్కృతికంగా, వైజ్ఞానికంగా సకలవిధాల అన్నిజాతులకంటె, దేశాలకంటె, జర్మన్‌జాతి, జర్మన్ దేశం గొప్పది. పవిత్రమైన ఒక బాధ్యతను నిర్వర్తించేందుకు నువ్వు జన్మించావు!" అనేమాటలు మా చెవులలో నూరిపోసేవారు.

ఆనాటి నాజీ విషప్రచారం

ఆరోజులలో మా చేతులలో హిట్లర్ "మైన్ క్యాంఫ్" వుండేది. గొర్రెల మందలవలె మేము ఒకరివెంట ఒకరం పోతూ "హిట్లర్ జిందాబాద్" అని అరిచేవాళ్ళం. మమల్ని ప్రపంచానికి నాయకత్వం వహించగల మహత్తర జాతిగా పేర్కొంటూ ప్రచారం విపరీతంగా సాగిపోతూవుండేది. బయట ప్రపంచంతో సంబంధంలేదు. నాజీ విషప్రచారాన్ని మేము నమ్మి మోసపోక గత్యంతరంలేని పరిస్థితి అది.

1944 లో పశ్చిమరంగానికి నేను పంపబడ్డాను ఫ్రాన్సులో పట్టుబడి అమెరికన్ జైలులో ఖైదుచేయబడ్డాను. ఇక్కడ నాకు బయట ప్రపంచంతో కాస్త సంబంధం కలిగింది. నా పరిచయస్థులలో అనేక మంది సోల్జర్లు ఫాసిస్టు వ్యతిరేకులు. వారిలో హెచ్చుమంది నీగ్రోలు. పరిపాలక వర్గాలవారి అభిప్రాయాలు వేరు; ఇప్పుడు వారు జర్మనీని రెండుగా చీల్చి వుంచాలని ప్రయత్నిస్తున్నారు వీరి సహాయం లేకుండా వుంటే, జర్మనీ ఈ విధంగా రెండు ముక్కలుగా చీలిపోయి వుండేదికాదు. మా మాతృదేశ పశ్చిమభాగంలో ఇప్పుడు ఫాసిజం తిష్టవేసి దుర్భర పరిస్థితులను కల్పిస్తున్నది.

సూత్న జీవిత సృష్టి

రెండేళ్ళు గడిచాయి. ఒకరోజు నన్ను అధికారులు గద్దించారు. "ఇంటికి వెళ్ళదామనుకుంటున్నామేం? జాగ్రత్త తూర్పు జర్మనీ సరిహద్దులో అడుగు పెట్టావా, అక్కడ రష్యన్‌లు నిన్ను పట్టుకుని సైబీరియాకు ప్రవాసం పంపిస్తారు."

కాని నేను తీరా వెళ్ళేసరికి నాకు కలిగిన అనుభవంవేరు. సోవియట్ సోల్జర్లు నన్నతి సోదరభావంతో చూశారు. నాకు రొట్టె, పాలు ఇచ్చారు; సిగరెట్లు యిచ్చారు. నా దౌర్భాగ్యమాలను అడిగారు. నా తల్లిదండ్రులు ఎక్కడ దున్నారో ప్రశ్నించి, నాగ్రామం చేరేటందుకు నాకు సహాయపడ్డారు.

నాగ్రామమంతా భస్మీభూతమైంది. జీవితమంతా యుద్ధంవలన నాశనమయి వుంది. తిరిగి జీవితాన్ని ప్రారంభించాలి. పునఃసృష్టి కావించాలి. ఇదే నా ఆశయం. నాకు ఫ్యాక్టరీలో పనిదొరికింది. స్వతంత్ర జర్మన్ యువకుల సంఘాలతో నాకు ఇక్కడనే పరిచయమయింది. సోవియట్ జోన్‌లో వున్న జర్మనీలో నూతన సంస్కరణలు ప్రారంభమయినవని, సైన్యాలు నిరాయుధం చేయబడినవని ఈ యువకులు తమ సంగాలలో, ఎన్నో విషయాలను మాట్లాడుకునేవారు. పెద్ద పరిశ్రమలు వ్యవసాయ సంస్కరణలు ప్రారంభించబడ్డాయి.

1947లో యువకులకు, యువతులకు విద్యగరపే పాఠశాలలు ప్రారంభింపబడినవనేవార్త నాకు వినవచ్చింది. నేనూ స్కూలులో ప్రవేశించాను. మాకు, స్కూలులో ఫిజిక్స్, లెక్కలు చెప్పేవారు. నేను మంచిమార్కులతో ఉత్తీర్ణుడ నయాను.

తరువాత టెక్నికల్ యూనివర్శిటీలో ప్రవేశించాను. అక్కడ 4 సం॥ లున్నాను, సోవియట్ పద్ధతిలో బోధింపబడిన ఈ విద్యాశిక్షణ నా జీవితంలో నూతన వెలుగులతో ప్రకాశించింది. మార్క్సిజం - లెనినిజం ప్రధాన సూత్రాలను చక్కగా అధ్యయనం చేయడం వలన ప్రకృతీ, సమాజ పుట్టుకలు, క్రమవికాస పరిణామములు నాకవగతమయాయి. ఒకయంత్రాన్ని తయారు చేయడం, దానిని ఉపయోగించడం నేర్చుకున్నాను. భౌతికావసరమైన వస్తువులను ఉత్పత్తి చేసుకోవడమేగాక, మానసిక వికాసానికి సాంస్కృతిక రంగవిస్తరణను కావించుకున్నాము. మాకుగల సిద్ధాంత పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టే అవకాశం కలిగింది. మామూలు పుస్తక పరిజ్ఞానమే కాక, ప్రత్యక్ష జీవితానుభవంలో, ఉత్పత్తి శక్తిని పెంపొందించుకలిగాము.

సిద్ధాంత ఆచరణ

ఈ నాలుగు సంవత్సరములు, మా ప్రజల జీవిత చరిత్రలో మహత్తరమైనవి. సోవియటు యూనియన్ నాయకత్వాన ప్రపంచమంతటా యుద్ధాలు నివారింపబడి, సుస్థిరశాంతి స్థాపించబడవలెననే కోరికతో జరిగే ఆందోళన, ఉద్యమం మమ్ములనాకర్షించింది. మా జర్మన్ కార్మికవర్గం, సోషలిస్టు యూనిటీపార్టీ నాయకత్వాన, జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లికన్‌ను స్థాపించుకోగలిగింది. జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో తలపెట్టబడిన పంచవర్ష ప్రణాళిక దిగ్విజయంగా సాగిపోతోంది. 1955 సంవత్సరానికల్లా మా దేశ చరిత్రలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని నూతన అభివృద్ధి కనిపించగలదు. కార్మికవర్గం ఆశయాలకు అనుగుణంగా, జర్మన్ రిపబ్లిక్‌లో సామ్యవాదవ్యవస్థ సృష్టింపబడవలెనని, ఒక ఏడాదిక్రితం, సోషలిస్టు యూనిటీపార్టీ తీర్మానించింది. తదనుసారంగా నూత్న ప్రణాళికలు అమలు జరుగుతున్నవి. ఈ తీర్మాన ప్రకటనకు జర్మను రిపబ్లిక్‌లోని కార్మికులు, విద్యార్థులు, ఆశేష ప్రజానీకం తమ హర్షామోదములను ప్రకటించడమేగాక, నూత్న వ్యవస్థా విర్భావమునకు కృషి సల్పుకున్నారు. మేము విద్యాలయాలలో అభ్యసించిన శాస్త్రం, ఆచరణలోకి వచ్చింది. ఇదివరకువలే ఏకొద్దిమంది దురాశాపరులో, పెట్టుబడిదారులో కాక, మేము నిర్మించబోయే పరిశ్రమలు, ప్రజలపరం కానున్నదని మాకు తెలుసును. ఇపుడు నిర్మింపబడుతున్నదిసామ్యవాదవ్యవస్థ అనేవిషయం తలచుకొన్నప్పుడు మాఆనందానికి మేరలేదు. ఈ చైతన్యమే మాకు ఉద్రేక కారణం. మా కృషికి హేతువు. మా బలానికి దోహదం.

విద్యార్థి జీవితం

విద్యాలయాలు మా అభివృద్ధికి శిక్షణ కేంద్రాలు. ప్రతి విద్యార్థి జీతం చెల్లించవలసిన అవసరంలేదు. నూటికి 85 మంది ఉచిత వేతనాన్ని పొందుతున్నారు. లైబ్రరీ గదుల, పరీక్షలకు మేము రుసుము ప్రత్యేకం చెల్లించనక్కర్లేదు. ట్రాములకు, నాటకశాలలకు మాకు రేటు తగ్గించబడుతుంది. హాస్టల్ సౌకర్

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల సమాలోచన

'ప్రవదా' పత్రిక వ్యాసభాగం

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను సమీక్షిస్తూ ప్రవదా పత్రిక ప్రకటించిన వ్యాసంలో కొంతభాగాన్ని దిగువ ప్రచురిస్తున్నాం.

ప్రస్తుత అంతర్జాతీయ క్లిష్ట సమస్యలను, పరిష్కరించుకొనుటకు, అనుసరించే విధానాలపట్ల, అన్ని దేశాలలోను కొన్ని మాసాలనుండి ఎంతో ఉత్సాహం పొడచూపింది. పరిస్థితులిట్లావుండగా, ఇంతటి ఉత్సాహం ముదియించడమనేది స్వాభావికమే.

అంతర్జాతీయ సంబంధాలలోని ఉద్రిక్తతను సడలించుకోవలసిన ప్రయత్నం నిశాల అంతర్జాతీయ వర్గాలలో ద్యోతకమయినదనే, విషయాన్ని ఎవరూ కాదనరు. స్పర్థకు హేతువులయే అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకొనుటకు చేసే ప్రతి ప్రయత్నమూ, ఇప్పుడు కనిపిస్తున్న యుద్ధ ప్రమాదాన్ని తగ్గించగలదు. ప్రజల వినాశనమునకు కారణమవుతున్న ఆయుధోత్పత్తిని తగ్గించి, కొన్ని వేల మిలియనుల ప్రజల జీవిత పరిస్థితులను చక్కదిద్దుతుంది. ప్రయత్నించడానికి మారుగా, అంతర్జాతీయ విషమసమస్యలను యుద్ధాధిక్యంగానే వుంచినట్లయితే, యుద్ధ ప్రయత్నాలు, ఆయుధోత్పత్తి అధికతరసైనికవ్యయం, అధికపన్నులు, మరిలైనవి ఉత్పన్నమై సామాన్యప్రజలజీవితాన్ని కృంగతీస్తాయి.

తన ప్రతిపాదనలను సోవియట్ రష్యా త్రికరణశుద్ధిగ ఆచరిస్తుంది

ఇటువంటి పరిస్థితులలో అది ఏదేశ ప్రభుత్వంకానీయండి; అంతర్జాతీయరంగంలో ఒక ప్రభుత్వం ఎట్టిసూచనైనా ప్రతిపాదిస్తున్నప్పుడు, ఆ ప్రతిపాదనను సాకల్యంగా అవలోకించి పరీక్షించవలసిన అవసరం, ప్రభుత్వవర్గాలవారికే కాక, తదితర వర్గాలవారికికూడ వుంది. క్లిష్టమైన, లేదా అపరిష్కృతమైన ఎట్టి అంతర్జాతీయ సమస్యనైనా సాధ్యమైనంగా పరిశీలించి, చర్చించి, ఒకరికొకరు సహాయపడుతూ, సహకార సానుభూతులతో స్నేహవాతావరణం మధ్య మెలగుతూ వుండామని, సోవియట్ ప్రభుత్వ నాయకులు పదే పదే ప్రకటనలు కావిస్తూ వచ్చారు. సోవియట్ ప్రతిపాదించిన ఈ శాంతి సహృద్భావక సూచనలు, వివిధదేశాల ప్రజలకు సంతృప్తినీ, ఆశనూ, ఉత్సాహాన్నీ జనియింపజేశాయి. జటిలమైన అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకునేందుకు సోవియట్ రష్యా చేసిన ప్రతిపాదనలలో వారికి అమిత విశ్వాసం వుంది. కారణం, సోవియట్ రష్యా తాను కావించిన ఏ ప్రకటనలనైనా త్రికరణశుద్ధిగ ఆచరణలో పెడుతుందని వారికి తెలుసును.

ఏప్రియల్ 16 వ తేదీన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు కావించిన ప్రసంగంలో "జటిలమైన అంతర్జాతీయ సమస్యలేవీ, అవి ఎంత చిన్నవైనా, లేదా ఎంత పెద్దవైనా, అన్ని దేశాల హక్కులను గౌరవించాలనే తలంపు వున్నపుడు, పరిష్కృతం కాకపోవు"ని పేర్కొన్నాడు. అంతేకాక అమెరికా తన న్యాయమైనపాత్రను నిర్వహించేందుకు సంసిద్ధమని పేర్కొన్నారు. ఐతే ఇదే ప్రసంగంలో తాను ముందుంచిన పైవాక్యాల మూలఅర్థానికి విభిన్నంగా మరికొన్నిమాటలను పలికాడు. అయినప్పటికీ అతని ఉపన్యాసాన్ని గమనించినవారు, ఐసెన్‌హోవరు శాంతి కోసం సుముఖత వహిస్తున్నాడని, ఆశాభావం వహించారు.

కాని, అతను మే 20 వ తేదీన కావించిన ప్రసంగం ప్రజలకు గల ఆశాభావాన్ని తెడరగొట్టింది. అతని, నాటి ఉపన్యాసంలో శాంతికి దోహదపడే ఒక వ్యాక్యమైనా లేకపోవడమే దీనికి కారణం.

చర్చిల్ ప్రసంగ పూర్వాపరాలు

ఇదీవల, కామన్స్ సభలో బ్రిటన్ ప్రధాని చర్చిల్ ఒక ప్రసంగం కావించాడు. ఆప్రసంగం, దానిపై కొనసాగిన చర్చ, ఒక్క బ్రిటన్‌లోనే కాక వివిధ దేశాలలో అనేకుల దృష్టిని ఆకర్షించింది. అంతర్జాతీయ జీవితాన్ని ఆట్టుడికిస్తున్న అనేక సమస్యలను, ప్రశ్నిలను తన ప్రసంగంలో చర్చికి ప్రస్తావించాడు. అమెరికన్ ప్రభుత్వం పాటిస్తున్న విధానాన్ని అనేక విషయాలలో బ్రిటిష్ ప్రధాని సమర్థించాడు. అయినప్పటికీ, చర్చిల్ ఉపన్యాసం, బ్రిటన్ పాటిస్తున్న కక్షావాదానికీ, అమెరికా వహించిన వైఖరికీగల భేదాలను ప్రతిబింబిస్తున్నది. బ్రిటన్, యునైటెడ్ స్టేట్స్‌లకుగల భేదం, కొన్ని ప్రత్యేక ప్రాముఖ్యతగల సమస్యలపై వున్నదని, అతని ప్రసంగం వ్యక్తం చేస్తున్నది.

తన ప్రసంగంలో చర్చిల్, సోవియట్ సంబంధాలను గురించి కొంత ముచ్చటించాడు. అయితే సోవియటు యూనియన్‌పై చర్చిల్ ప్రకటించిన అభిప్రాయాల నన్నిటినీ సోవియటు ప్రజలు, అంగీకరిస్తున్నారని దీని అర్థం కాదు. సోవియటు ప్రజలకు విషమర్షవార్హమైన విషయాలు, చర్చిల్ ప్రసంగంలో లేకపోలేదు. అయితే మాకిప్పుడు కావలసినది, చర్చిల్ ప్రసంగంలోని ఏయే విషయాలు అభ్యంతరకరములో వాటిని వేరే ప్రత్యేకించి పేర్కొనడం కాదు. వాటిని "ఇవి" అని ఎత్తిచూపడమూ కాదు. శాంతిస్థాపనదృష్ట్యా, వివిధదేశాల భద్రత దృష్ట్యా, అంతర్జాతీయ విషమ సమస్యలను వెంటనే పరిష్కరించగలందులకు, చర్చిల్ ప్రసంగంలో పేర్కొన్న ఏయే విషయాలు చక్కగా ఉపకరించగలవనేది మా కత్యంతప్రధానం.

శాంతికోసం, బ్రిటిష్‌ప్రజలు పడే ఆవేదన, చర్చిల్ ప్రసంగంలోని కొన్ని విషయాలలో బహిర్గత మవుతున్నది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో కలకొన్ని ప్రధాన హంశాల విలువను తూచిచెప్పడంలో చర్చిల్ ఉపన్యాసం, అతనికిగల వాస్తవిక దృక్పథాన్ని తెలియజేస్తున్నది. శాంతి సంరక్షణకై తహతహలాడే ప్రజలు, చర్చిల్ కావించిన ఈసూచనలను, గమనించిన మూల్యాలను పరిశీలించి, వాటిపట్ల తమ హర్షామోదాలను తెలియజేశారు. కాని, ఇదేసమయంలో, ఈ సూచనలను ఎరుగ్గాంటూ, వ్యతిరేకతను కొందరు ప్రదర్శించారు. ప్రత్యేకించి యునైటెడ్ స్టేట్స్‌లోని కొందరు ఎవరయితే యింకా ఈ అంతర్జాతీయ ఉద్రిక్తపరిస్థితులు ఇదేవిధంగా కొనసాగడంలో ప్రత్యేకశ్రద్ధను చూపుతున్నారో, ఆవర్గాలవారికి చర్చిల్ కావించిన సూచనలు కంటకప్రాయమైనాయి.

చర్చిల్ కావించిన ప్రకటనలో ఇది సమనింపత్తులు: "రష్యాభద్రత, పశ్చిమ యూరపు స్వాతంత్ర్య క్షేమములు పరిష్కరింపబడాలని సమస్యలని నేను నమ్మను."

త్వరితగతిని పరిష్కరించుకోవలసిన అంతర్జాతీయ సమస్యలపట్ల ఉత్సుకత చూపిస్తున్న, శాంతిని వాంఛిస్తున్న, యుద్ధాన్ని ద్వేషిస్తున్న వారికి చర్చిల్ పైన నుడివిన మాటలు ఆకర్షణీయమే అయినవి. వారి సానుభూతిని పొందినవి.

పైన ఉదహరించిన చర్చిల్ ప్రసంగం, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో సమయోచితమైనదని, మాదేశీయులు భావిస్తున్నారు. సోవియట్ ప్రజల దృష్టిని పైప్రకటన ఆకర్షించినది.

పశ్చిమ యూరప్ భద్రత స్వాతంత్ర్య పరీక్షణ, రష్యా క్షేమం అనే చర్చిల్ వాక్యాలలో, గమనించదగినది ఏమంటే, చర్చిల్ తన దేశక్షేమాన్ని దృష్టిలో వుంచుకునే చర్చిల్ ఈప్రకటన చేశాడనేది. అయితే ఇదే సమయంలో ఒక విషయం కూడా గుర్తించవలసివుంది. బ్రిటన్ జాతీయ క్షేమమనేది, అంతర్జాతీయ సహకార బలంమీదను, శాంతిని బలపరచడంలోను, సంయుక్తీకరింపబడినది; గనుక శాంతిని కోరే దేశాలు, సోవియట్ యూనియన్, వైప్రకటనను చక్కగా అర్థంచేసుకుని, దానినిబలపరచుతాయి.

చర్చిల్ ప్రతిపాదించిన, సోవియట్ యూనియన్ భద్రత, పశ్చిమయూరపు క్షేమము అనే థీసిస్, ఎంతో ప్రధానమైనది. ఏమీ అంటే, ఈవిధంగా ప్రకటించడం వలన, కేవలం సోవియట్ యూనియన్, బ్రిటన్‌ల మధ్య వుండే సంబంధాలను మాత్రమేగాక, మొత్తంగా శాంతి సమస్యను, దానిని బలపరచవలసిన ప్రశ్నను, చర్చిల్ ఒకసారి అందరిదృష్టికీ తెచ్చాడు.

సమాధానం కుదుర్చుకోవలసిన, అనేక అంతర్జాతీయ సంక్లిష్టసమస్యలలో ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి కూడుకుని వుండడంవలన, వీటిని ఒక కలంచిందుతోనో, లేక ఒక హఠాత్ నిర్ణయంవలననో పరిష్కరించుకోవలేము. అతి తేలికగా వీటిని పరిష్కరించి, ఆవిధంగా చేసే ప్రయత్నాలు విఫలంగాకతప్పదు. కొరియా యుద్ధసమస్య, జర్మన్ సమస్య వీటి పరిష్కారంలో ఏమాత్రం అభ్యుదయం సాధించగలిగినా, ప్రస్తుతి ఉద్రిక్త అంతర్జాతీయ వాతావరణం తొలగి, తదితర సమస్యలను పరిష్కరించుకుందుకు ఒకమార్గ మేర్పడుతుంది. అంతర్జాతీయ సమస్యా పరిష్కారంకొరకు బహుశః ఇట్లాంటిదేశోద్దేశాన్ని తన మనస్సులో వుంచుకునే, చర్చిల్ ప్రసంగించివుండవచ్చును. "ప్రతీవిషయం పరిష్కరించుకోనిదే, సోవియట్ రష్యాతో ఏసమస్యా పరిష్కరింపబడడం సాధ్యంకాదని భావించుకోవడం, పొరపాటని నా అభిప్రాయం. మనల నెదుర్కొంటున్న క్లిష్టకష్టతర సమస్యలలో ఏరెండిటినో, మూడింటినో పరిష్కరించుకో గలిగితిమా, అది శాంతిని వాంఛించే ప్రతీదేశానికీ, లాభదాయకమేనని నా నిశ్చయం."

ప్రతీ శాంతి కాముక దేశమూ, కొరియన్ సమస్య వెంటనే పరిష్కరింపబడవలసని కోరుతున్నది. సమాధానం కుదుర్చుకోవలసిన అనేక ప్రధాన అంతర్జాతీయ సమస్యలలో, కొరియా ప్రశ్న ఒకటి.

చైనీస్ రిపబ్లిక్, కొరియన్ ప్రజారాజ్యం, అతి చొరవతో కొన్ని సూచనలను ప్రతిపాదించి, శాంతి స్థాపన కనుగుణమగు ఒడంబడికకు వీలగు పరిస్థితులను కల్పించినవి. శాంతి మార్గాన్ని సుగమం చేస్తున్న ఈ దేశాల శాంతి ప్రతిపాదనలను సోవియట్ రష్యా బలపరిచింది ఈ విషయం అందరికీ సుభోదకమే!

చేసుకున్న ఒడంబడికనాధారం చేసుకుని, క్షతగాత్రులైన, రోగగ్రస్తులైన యుద్ధఖైదీల మార్పిడి కొరియాలో ఆచరణ కొచ్చింది. మొత్తం యుద్ధఖైదీల పంపకం గురించి పాన్‌ముంజాన్‌లో ఏప్రియల్ 26 న రాయబారాలు ప్రారంభింపబడినవి. చైనా-కొరియాలు ప్రతిపాదించిన సూచనలు ప్రత్యేకంగా మే 7 వ తేదీన సూచించిన ప్రతిపాదనలు, యుద్ధఖైదీల సమస్యను పరిష్కరించుకోవడం ఎంతో శ్రేయోదాయకమనీ, అదిపరిష్కరింపబడినపుడు, కొరియా యుద్ధవిరమణ ఎంతో సులభతరంకాగలదనీ స్పష్టంచేశాయి. ఈవిషయం నిష్పక్షపాతదృష్టితో పరిశీలించితే, వాస్తవమని తెలియగలదు.

చైనా-కొరియాలు ప్రతిపాదనలను చర్చిల్ సానుభూతితో, ప్రశాంతంగా పరిశీలించాడు: "ఒడంబడికకు కూరిటరుగు అవసరమయిన పరిస్థితులను ఈ ప్రతిపాదనలు కల్పించగలవని భావించేటందుకు, కారణమేమీ నాకుని పించడంలేదు."

పాన్‌ముంజాన్ రాయబారాలను సంప్రతింపులను భగ్నంచేసి "యునైటెడ్ నేషన్స్ కమాండ్" వైఖరిని కామన్స సభలోని కొందరు సభ్యులు తీవ్రంగా నిరసించారు; కొరియన్ సమస్యను పరిష్కరించుకొనక, జాప్యం చేస్తున్న వైఖరిపట్ల బ్రిటిష్ ప్రజలలో అసంతృప్తి ప్రబలింది. ఆ అసంతృప్తిని చర్చిల్ ప్రసంగం, కామన్స సభాసభ్యుల విమర్శనాత్మక ఉపన్యాసాలలోను ప్రతిబింబిస్తున్నది.

ఇటీవలనే, ఆటవిక పైశాచిక ప్రవృత్తితో నిరంతరమూ కొరియన్ పట్టణాలపై, పల్లెలపై అంబారాగ్ మొదలగు పైనాపట్టణాలపై బాంబులను కురిపించడంపట్ల యు. ఎస్. జనరల్ హారిసన్ పాన్‌ముంజాయ సంప్రతింపులకు విఘాతం కల్పించే వైఖరిపట్ల బ్రిటన్ ప్రజలే గాక, తనికరదేశ ప్రజలు క్రోధం వహించారు; తమతీవ్ర అసమ్మతిని తెలియజేశారు.

జర్మన్ సమస్య

మొన్న మొన్ననే పార్లమెంటులో ప్రసంగిస్తూ, ప్రధానమంత్రి నెహ్రూ, హారిసన్ వైఖరిని విమర్శించాడు. గత సంవత్సరాంతంలో యు. యస్. ఓ. కొరియన్ యుద్ధ ఖైదీల పట్ల గావించిన నిర్ణయాలకు సవరణ తీసుకున్నప్పటికి పూర్తిగ వ్యతిరేకమైనదని నెహ్రూ తన ప్రసంగంలో స్పష్టం చేశాడు. కొరియా పై నాలుగావించిన సూచనలు "సంప్రతింపులకు ఒడంబడికలను, ప్రాతిపదికలుగా ఎంతో ఉపకరించగలవు; మేము ఈసమస్య పరిష్కరింపబడగలదని విశ్వసిస్తున్నామ"ని నెహ్రూ అదేప్రసంగంలో ఆశించాడు. కాని, హారిసన్ వైఖరి కారణంగా, పాన్‌ముంజాన్‌లో ప్రారంభింపబడిన సంప్రతింపులకు అవరోధం కలిగింది.

ఇట్టి పరిస్థితులలో, జాప్యమవుతున్న పాన్‌ముంజాయ సంప్రతింపుల పట్ల అమిత అసంతృప్తిని ప్రకటిస్తూ లేబర్ నాయకుడు అట్లీ కామన్స్ సభలో చేసిన ప్రసంగాన్ని బాగుగా అర్థం చేసుకోవచ్చును.

చర్చిల్ ప్రసంగంలో జర్మన్ సమస్య ప్రత్యేక స్థానాన్ని వహించింది. యూరపులో అత్యధిక ప్రాముఖ్యత వహిస్తున్న సమస్య జర్మన్ సమస్యనని చర్చిల్ న్యాయంగానే పేర్కొన్నాడు. కరువు చర్చిల్ యిందువిషయమై [illegible] ప్రాముఖ్యత కలదు. ప్రస్తుతపుటికి, జర్మన్ సమస్యపై చర్చిల్ ప్రకటించిన అభిప్రాయాలు, వీరభగవానూ, ఆ సమస్యను చర్చలలో పరిష్కరించేదిగా మాత్రం పరిగణింపబడవలసి లేదు.

అన్నిటికంటె ఇప్పుడు ఎవరికైనా ఒక విషయం తప్పకమానదు. యాల్టా, పోట్సడాం నిర్ణయాలలో చర్చలలో తాను పాల్గొన్నప్పటికీ, చర్చిల్ వాటి ప్రస్తావనకే, తన ప్రసంగంలో ఎత్తుకోలేదు. జర్మన్ సమస్యకుల ప్రధాన మార్గాలను వర్ణించి, సమైక్య జర్మనీ అవతరణకు కావింపబడిన యాల్టా పోట్సడాం నిర్ణయాలను, చర్చిల్ ప్రస్తావించకనే బిడిచిపెట్టాడు.

పైన ఉదహరింపబడిన చారిత్రాత్మక నిర్ణయాలు, ఒడంబడిక పత్రాలు, పశ్చిమ రాజ్యాలకు, సోవియట్ కుటుంబ్యలు వుండవలసిన సన్నిహిత సంబంధాలను వ్యక్తపరుస్తాయి. జర్మన్ సమస్యపై, యుద్ధకాలంలో కొన్ని నిర్ణయాలంగ రింపబడి, యుద్ధానంతరం అవి ధృవీకరింపబడినవి. ఈదృష్టితో, పై ఒడంబడికలు, జర్మనీని సమైక్యపరచుటను, దానినొక శాంతికాముక, ప్రజారాజ్యంగా రూపొందించుటకు ప్రయత్నం చేస్తూ "రష్యాభద్రత, పశ్చిమ యూరపు స్వాతంత్ర్య క్షేమాలు" విషయమై ఉపయుక్తం కాగలవు.

(మిగతా వచ్చేవారం)

నూతన ప్రాథమిక విద్య అంతర్యం

నిరుద్యోగులైన విద్యాధికులు లేని సమాజ సృష్టియే

రాజాజీ పెడతల పుట్టిన ఆలోచనలు పేద బిడ్డలకు హానికరమని హెచ్చరిక

ఆంధ్రరాష్ట్ర అవతరణ సమయంలో అమలు జరపడం భావ్యంకాదని వివరణ

ప్రాథమిక విద్యావిధానాన్ని గురించి శ్రీమాన్ రాజగోపాలాచార్యులు తాము గవర్నరు జనరలుగావున్న రోజులలో వ్యక్తపరచి, తీవ్ర విమర్శకు గురిఅయిన అభిప్రాయాలే నేడు నూతన ప్రాథమిక విద్యా ప్రణాళికరూపంలో ప్రతిబింబిస్తున్నాయనీ, ఎన్నో దుష్ఫలితాలకుతోడు, నిరుద్యోగులైన విద్యాధికులులేని సమాజసృష్టియే ఈ ప్రణాళిక లక్ష్యమని ఈవ్యాసంలో విశదపరచబడింది.

ఆంధ్రరాష్ట్ర మహోదయ సమయంలో వివిధ సమస్యల నెదుర్కొనుచు ఆంధ్రులు ముందడుగు వేయుటకు ప్రయత్నించుచున్నప్పుడు రాజాజీ విడిపోయే వారికొక నిరుపయోగమైన, ప్రమాదకరమయిన ప్రాథమిక విద్యా విధానము నంటగట్ట తలపెట్టారు.

శ్రీ రామరాజు నరసింహారావుగారు (విశాలాంధ్ర, 19-5-53) వ్రాసిన వ్యాసములో ఈ నూతన ప్రణాళిక ఆచరణ సాధ్యంకానిదని నిరూపించబడింది. మద్రాసు రాష్ట్రంలో ఎంతమంది విద్యావేత్తలు శాదన్నప్పటికి చివిపించుకోకుండా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళంటున్న మంత్రి యం. వి. కృష్ణారావుగారు ప్రత్యేకంగా కృషిసల్పి కనిపెట్టిన నూతన విధానమేమియు కాకపోగా; ఈ నూతన ప్రణాళికకు రాజాజీ గవర్నర్ జనరల్‌గా వున్నప్పుడు బొంబాయిలో చేసిన ఉపన్యాసమే పునాదియను విషయమును పాఠకులు గమనింపవలసి యున్నది. రాజాజీ నాడు బొంబాయిలో చేసిన ఉపన్యాసంలో, వారమునకు 3 రోజులు చదువు, 3 రోజులు తల్లిదండ్రులవెంట వుండి వృత్తులలో నిపుణులుగా తయారగుట బాలబాలికలకు మంచిదని సూచించబడింది. కాని ఆ రోజులలో భారతదేశంలోని ఏ విద్యావేత్త రాజాజీని సమర్థించకపోగా, విశదంగా విమర్శించడం జరిగింది. తత్ఫలితంగా రాజాజీ ఈ విధానమునుగురించి ప్రసంగం చేయకుండావుండి, యీసారి మంత్రి కృష్ణారావుగారద్వారా కొద్ది మార్పులతో మన నెత్తిన ఈ నూతన విధానమును కట్టబెట్టారు.

ఇంకొక చండుగుమూరి ప్రణాళిక

ప్రణాళికయిక విధానమును గురించి తీరక లేకుండా ఉపన్యాసములు చేయుచున్న రాజాజీ ప్రభుత్వం, కాంగ్రెసు నాయకులుకూడ, పేదప్రజలకు తగిన ప్రాథమికోచిత నిర్బంధ విధ్యావిధానమును ప్రవేశపెట్టలేకపోయారు. దేశమంతటా 10 సంవత్సరాలలో నిరక్షరాస్యతను నిర్మూలించగలమని ప్రగల్భాలు పలికిన నాయకులు, ప్రభుత్వ అధినేతలు, తమ విధానములన్నియు నిష్ఫలమైన యధార్థమును కప్పిపుచ్చుకొనుటకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. బేసిక్ విద్యా విధానము ప్రవేశపెట్టి, ఆ విధానమును గురించి వారికే పూర్తి నమ్మకము లేకపోయినప్పటికి, గాంధీపేరు చెప్పుకొని కొంతకాలం ప్రజలను మభ్యపెట్టగలమని, ప్రజలద్రవ్యమును లక్షలాదిగా వృధాచేశారు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకివచ్చిన నాటినుండి ప్రణాళికలను గురించి చెప్పుటమేకాని వారు విద్యాశాఖలో సాధించినది మాత్రం నామమాత్రంగా కూడ చెప్పుకోదగినదేమియూ లేదు.

బేసిక్ విద్యకు పునాది అసమంజసపట్టికలు లే

మద్రాసు స్టేట్‌లోగల, 28,000ల ప్రాథమిక పాఠశాలలలో 600 మాత్రం బేసిక్ పాఠశాలలుగా వున్నవి. బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలు 60 మాత్రం వున్నవి. మద్రాసు స్టేట్‌లో యిప్పటికి 650 లకు మించిన జనాభా కల్గిన 4,000 ల గ్రామములు ఎటువంటి పాఠశాలలు లేక అజ్ఞానములో మునిగియున్నవి. ప్రజల [illegible] విద్యను గురించి యీ ప్రభుత్వం యింత నిర్లక్ష్యమును ప్రదర్శించగా, సలహా 18/- లు స్టైపెండ్ పుచ్చుకుంటున్న బేసిక్ ట్రెయినింగ్ విద్యార్థులు [illegible] 1 [illegible] 18/- లు [illegible] కూడ [illegible] యీ బేసిక్ విద్యావిధానమును రాష్ట్రంలోని అంతటా అమలు జరుపుట ఆర్థికంగా సాధ్యంకాని పనియని, బేసిక్ విద్యా విధానమతమనుదివాళాతీయంచగలదని, యీ ప్రభుత్వం గ్రహించింది. కాని తమ విద్యావిధానం దివాళాకోరు విధానమని అంగీకరించుటకు ధైర్యంలేని కాంగ్రెసు ప్రభుత్వం తరఫున మంత్రి డాక్టరు ఎం. వి. కృష్ణారావుగారు ప్రస్తుతం బేసిక్ పాఠశాలలలో పని చురుకుగాను, ఉత్సాహవంతముగాను జరుగునట్లు చూచుటయే తమ కర్తవ్యమని, బేసిక్ పాఠశాలలసంఖ్యను పెంచుట మిక్కిలి ముఖ్యమైన పని కాదని చెప్పటం ప్రారంభించారు. ఈ బేసిక్ విద్యను రాష్ట్రమంతటా అమలుజరపటం కష్టం కాబట్టి యీ నూతనవిధానం బేసిక్ విద్యకు పునాది కాగలదని మంత్రి కృష్ణారావుగారు సెలవిచ్చారు. (హిందూ, 4-5-53)

రిటాప్షీటుకు విలువతగ్గే ప్రమాదం

గాంధీ పేరు చెప్పుకొని ప్రజలను మభ్యపెట్టుటకిది మరొక ఎత్తు తప్పదీనిలో నిజం ఏమాత్రం లేదు. కాని దీని ఫలితంగా విద్యార్థుల సంఖ్య పెరగవా పెరగకపోయినా, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గుటం, నిరుద్యోగం పెరగటం ప్రభుత్వమునకు విద్యాశాఖపై ఖర్చు తగ్గించుకొనుటకు వీలుకలగటం [illegible] ప్రజల [illegible] ప్రాథమిక విద్యకు [illegible] నుండి ప్రభుత్వము [illegible] కష్టములు. [illegible] సమస్యలు [illegible] ప్రాథమిక [illegible] పెరుగుతే [illegible] ధము లేకుండా ప్రాథమిక పాఠశాలల యొక్క రిటర్నుకార్డు షీట్‌కు ఏమియు విలువ లేనందున పేద విద్యార్థులెందరో సెకండరీ స్కూళ్ళలో ప్రవేశింపలేక పోవుచున్నారు.

విద్యాధికులులేని సమాజసృష్టి

ఈ నూతన ప్రాథమిక విధానమును ప్రవేశపెట్టినచో, ప్రాథమిక విద్యకు, సెకండరీ విద్యకు సంబంధము లేకుండా పోవును. కాబట్టి, ప్రైవేట్ పాఠశాలలలో చదివి సెకండరీ పాఠశాలలలో ప్రవేశించలేని పేద విద్యార్థులందరూ అక్షరాస్యులైన కూలీలుగా జీవింపవలసిన ఘోరఫలితములు కలుగు ప్రమాదమున్నది ఈ నూతన విధానమును అమలు పరచినచో, ప్రజలకు తగిన ప్రాథమిక విద్యను, ఉద్యోగమును యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వమునకు లేకుండా పోగలదు. ప్రజలకు తగిన విద్యను, అర్హతలకు తగిన ఉద్యోగములను, యివ్వలేని యీ ప్రభుత్వం, యోగ్యతలు లేక అక్షరాస్యులైన కూలీలు అధిక సంఖ్యాకులుగల, నిరుద్యోగులైన విద్యాధికులులేని సమాజమును సృష్టించి, తమ అధికారమును నిలబెట్టుకో వలెనను తహ తహ కూడ వీరికి లేకపోలేదు.

మద్రాసు స్టేట్‌లో బ్రిటిష్‌ప్రభుత్వం ప్రసాదించిన వలసరాజ్య విద్యావిధానము కూడ పల్లె ప్రజలకు రాజకీయ చైతన్యము కలిగించిన దానికంటె నిరుపయోగమై, పల్లె ప్రజలను రాజకీయములకు దూరముగా వుంచగల విద్యావిధానముగా యీ నూతన ప్రాథమిక విద్యా ప్రణాళికను అమలు జరుపనున్నారు. వలసరాజ్య విద్యావిధానములో పెరిగిన ప్రజలే తమదివాళాకోరు తత్వమును పసిగట్టుట చూసిన ఈ ప్రభుత్వం, ప్రజలను చూసి ముఖ్యంగా గానున్న ఆంధ్ర రాష్ట్రమును చూసి, బెదరిపోవుచున్నదనుటకు, రాష్ట్రము విడిపోవునున్నప్పుడు, హడావుడిగా, ఈ విధానమును 1953 జూన్ నుండి అమలుపరచవలెనని పట్టుపట్టుటయే కారణము.

ప్రమాదకర అమలు పరచేయడల కలిగే దుష్ఫలితాలు

ఈ నూతనవిద్యా విధానము వలన దుర్భరమగు ఆర్థిక, రాజకీయ, సాంఘిక దుష్ఫలితములు కలుగును:

1. పల్లె ప్రజలలో అధిక సంఖ్యాకులు సెకండరీ విద్యకు అనర్హులై అక్షరాస్యులైన వ్యవసాయ కూలీలుగా తయారు కాగలరు.

2. ఈ నూతన ప్రణాళిక ననుసరించి విద్య నభ్యసించినవారు భారీ యంత్ర పరిశ్రమలలోను, పెద్ద పెద్ద ఉత్పత్తి కేంద్రములలోను, టెక్నికల్ నిపుణులుగా పని చేయుటకు, తగిన విద్యను పొందుట కర్హులు కారు. తత్ఫలితముగా పారిశ్రామికముగా వృద్ధి పొందవలసిన భారతదేశంలో తగిన పాత్రను వహించుటకు యీ ప్రాథమికవిద్య నభ్యసించువారు అనర్హులగుదురు. ఆంధ్రదేశం పారిశ్రామికాభివృద్ధి పొందవలెనని యితర రాష్ట్రములనుండి, యితర దేశములనుండి టెక్నికల్ నిపుణులను తీసికొని రావలసి వచ్చును.

3. ఈనూతన ప్రాథమికవిద్యావిధానము మేజరు పంచాయితీ, మునిసిపాలిటీలుగల పెద్ద గ్రామములలోను, పట్టణములలోను అమలుపరచబడదు. కాబట్టి యీ విధానమువలన కలుగు దుష్ఫలితములకు పల్లె ప్రజలు మాత్రమే గురియగుదురు. దీని ఫలితముగా ఆధునిక టెక్నికల్, విశ్వవిద్యాలయపు విద్యవలన కలుగు లాభములు పల్లె ప్రజలకు శూన్యము కాగలవు. తత్ఫలితముగా పల్లె ప్రజలు, వెనుకబడిన జాతులకు, చెందినవారు పట్టణ ప్రజల నుండి పూర్తిగా దూరమగుటయేగాక వారికి అనేక రంగములలో దాసోహం మనవలసిన దుస్థితికి గురియగుదురు.

4. రాజకీయముగా అభివృద్ధికాని ప్రాంతములు శాశ్వతముగా అభివృద్ధి పొందిన ప్రాంతీయుల, జాతుల, అధికారమునకు దాసోహ మనవలసి వచ్చును. ఈ దుష్టవిధానమును అభివృద్ధిపొందిన ప్రజలు ఎదిరించగలరని గ్రహించియే, రాజాజీ ప్రభుత్వం, 'విభజించు' పాలించు సూత్రము ననుసరించి పల్లెప్రాంతములోనే యీ విధానమును అమలు పరచుటకు నిర్ణయించినది.

5. నిరుద్యోగులైన విద్యాధికులున్న మన సమాజములో నిరుద్యోగులైన అక్షరాస్యులను మాత్రమే యీ విధానము సృష్టించును. అటువంటి సమాజమును పరిపాలించుట తేలికయని, అట్టి సమాజము నుండి రక్షించు పోలీసింటరీ ప్రతిపక్షముకూడ కొలదిమంది పట్టణ

(మిగతా 6 వ పేజీలో)

"లంచ్"

చిల్డ్రన్స్‌ఆర్ట్ : ప్రథమబహుమతి
చిత్రకారిణి : కుమారి ప్రమీల (13 సం॥లు)
బిషప్ అజరయ్య గరల్స్‌హైస్కూల్, విజయవాడ.

ఉత్తమ రచనలను పంపవలె

తెలంగాణా రచయితల సంఘం విజ్ఞప్తి

తెలంగాణా రచయితల సంఘం, (హైద్రాబాద్) అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ దాశరథి, సి. నారాయణ రెడ్డిగార్లు ఈక్రింది విజ్ఞప్తిని కావిస్తున్నారు:

"నేడు తెలుగులో సజీవమైన రచనలెన్నో వెలువడుతున్నా ఆధునిక సాహిత్యానికి దర్పణంలా వుండే విమర్శాత్మక గ్రంథం ఇంతవరకు రాలేదు. ఆధునిక సాహిత్యానికి భాషాపరత్తులో ఉన్నతస్థాయి ఏర్పడాలంటే దానిలోని వివిధ విధులైన కవిత్వం, కథానిక, నవల, గల్పిక మున్నగు అంశాలపై విమర్శప్రధానమైన విమర్శవివేచనకల్గిన వ్యాసాలవసరం. పాశ్చాత్య సాహిత్యంలో ప్రత్యేకించి ఆంగ్లంలో ఈ విమర్శాత్మక శాఖ బాగా అభివృద్ధి చెందడం వల్ల అక్కడి ప్రజలకు సాహిత్యంలోని విభిన్నశాఖలను గురించి క్షుణ్ణమైన పరిజ్ఞానం ఏర్పడే అవకాశం కల్గింది. సాహితీవిషయంలో విఫలమైన పరిజ్ఞానం పఠితలకు లభించడానికి ఇటువంటి సంచికలు ఉపకరిస్తాయి. భారతీయ భాషల్లో ముఖ్యముగా తెలుగులో ఇట్టివి లభించకపోవడం శోచనీయం.

ఈ కొరతను పూరించి, తెలుగులో విమర్శశాఖకు పాదులు వేయడానికి తెలంగాణా రచయితల సంఘం పక్షాన సాహిత్య సంచిక ప్రకటిస్తున్నాం. ఆయా సాహిత్యరంగాల్లో నిష్ణాతులైన యావదాంధ్ర రచయితలచేత ప్రత్యేక శీర్షికలపై వ్యాసాలు వ్రాయించి ప్రచురించాలని మా ఆకాంక్ష. ఆధునిక సాహిత్య సమగ్రస్వరూపాన్ని అవగాహన చేసుకోవడానికి ఈ సంచిక ఉపకరిస్తుందని మాకు ప్రగాఢ విశ్వాసముంది. ఉత్తమ రచనాశక్తుల రచయితలందరితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే వీలుండదు. కాబట్టి ఈ ప్రకటనలనే ఆధారంగా తీసుకొని రచయితలు తమ అమూల్య వ్యాసాలద్వారా, సాహిత్యాభిమానులు విరాళాలద్వారా సహకరించి మమ్మల్ని ఇతోధికంగా కార్యోన్ముఖులుగా చేస్తారని ఆశిస్తున్నాము."

"మా జీవితమే హాయి"

చిల్డ్రన్స్‌ఆర్ట్ : ప్రత్యేక బహుమతి
చిత్రకారిణి : ఎ. హై

నోటికాడ పైరు

(3 వ పేజీ తరువాయి)

కలకలలాడటంచూసి ఆనందంతో పొంగిపొర్యారు.

పరోజుల్లో పైరు బ్రతికి పచ్చబడ్డాక మట్టి తీసి: పోట పైరు అతకలేదు. వెంకటేశు నారాయణతో కలసి కలుపుతీస్తూ—

"ముందుకు ఆ మట్టత్తివచోట బెత్తెడెత్తున చురువు తోలాలి".

"అంతెరువు ఎక్కడొస్తామామా—"

"ఏరిపోసేది. యింటికాడ ఆడోళ్లు ఎండేస్తారు."

"కూలికి పోవద్దా—"

"ఎప్పుడూ కూలి వుండదా — పిలా పొద్దున్నే పశువులు పొయ్యే యేళకి పేడేసి పోవచ్చుగా — కూలికి"

"యింతకి వానకురవదద్దా"

"కురవ కెక్కడపోద్ది — తూనీగలు ఆకుతుండే తొరలో నేవుంది యోగం—"

వానకురవని ఏరుబొంగింది. ప్రవాహం తుమ్మల బీడు కొత్త మాగాణి మీద గనిమెలు అగుపడకుండా పారుతుంది ఏరు తగ్గిందా లా వెంకటేశు పొలా దాపుకపోయిచూసు కొని వచ్చేవాడు. నాలుగు రోజులకు కాని ఏరు తగ్గలేదు. వెల్లువచెబ్బకి పైరు అలికినట్టయి పోయింది. అయినా పది రోజుల్లో సర్దుకొని కదబడి పోయింది.

పండుగ వెల పెట్టంగానే తుమ్మల బీడికి పశువులు తోలారు. వెంకటేశు చేసిన మాగాణికి మూడు వైపుల బీడుంది. ఒకనాడు వేంకటేశు చేలోకి పోయి చూడగా బీడు అంచుల్లో పశువులు చేలోపడి మేశివున్నై అప్పటినుండి పశువుల కాపర్లతో తగవులాడని రోజంటూలేదు వెంకటేశుకు. ఒకనాడు అతని వోపిక హరించి పోయింది. పశువుల వద్దవుండే మనిషిని పట్టుకొని రెండు తగిలించాడు. ఇంతలో యితర పశువులకాపర్లువచ్చి వెంకటేశు పైకి కర్రలు తీసుకొని దూసారు వెంకటేశుకు బాగా దెబ్బలు తగిలినై. అట్టనే ముక్కుతూ మూలుగుతూ చేసుకద్ద తూర్నై సాయింత్రం కాంతయ్య దగ్గరికి పోయి జరిగినదంతా చెప్పాడు.

"కేసుపెట్టు - పచ్చగావున్న చేలో పశువులు తోల్తారూ"

"కేసుపెట్టి నేసేనా గెలాయించేది"

"ఏ మిటో యే — అట్లా జవాగా వుంటావు. ఎవరూ సాక్ష్యం పలకరూ"

"మనతట్టు ఎవురు పలకతారూ—"

"అట్టయితే — జాగ్రత్తగా కాపలా కాయి-యింకేంజేస్తావ్—"

ఇంతలో పోస్టుజవాను వచ్చి — "ఏమోయ్ వెంకటేశు నీకోసం మధ్యాన్నంనుంచి గాలిస్తున్నా — నీకు రిజిస్టరు వచ్చింది—"

"ఏంటి—" వెంకటేశు వులిక్కిపడి కాంతయ్యవైపు జూశాడు.

కాంతయ్య రిజిస్టరు కవరు అందుకొని" కొండారెడ్డి నీకు రిజిస్టరు నోటీసిచ్చాడు.

"దేనికి"

"ఏమో — కవరు చించి తేగదూ. తెలిసేది"

"మారాజుకి వొందకరాల మాగాణి వుంది. యదవ పోరంబోక్కి యింత యిదవుతుందాడే"

"వాళ్ళికేనోయ్ ధన దాహంజాస్తి"

"యింతకీ తీసుకొనేదేనా రిజిస్టరు" పోస్టు మనిషి తొందరపడుతూ అడిగాడు.

"తీసుకోడూ" కాంతయ్య నశ్యం పీలుస్తూ అన్నాడు.

"అయితే దీనిమీద ముద్దరెయ్-యిదివేలికిరాసుకో—" వెంకటేశు బొటన వ్రేలిముద్రవెయ్యగా పోస్టుజవాను వెళ్లిపోయాడు. కాంతయ్య కవరు చింపి చదువుకొని—"ఓసారో-నీవు పావుకారు మంగయ్యకు ప్రోనోటు వ్రాసిచ్చావు గదూ-అది కొండారెడ్డికి అర్జంటేసి యిచ్చాడు. ఆయన దావా చేస్తానని నోటీసిచ్చాడు.

"ఆ-యిదేం అన్యాయమండి-"

"అన్యాయ మేముంది అనుకుందేగా-వాళ్ళెన్నో యిబ్బందులు పెట్టటానికి చూస్తారు. వీటి పొలం—యేటి పోరంబోకు తాతల హయాం నుంచి కొండారెడ్డి గొడ్లు మేస్తుండినయ్ కావలసినంత వంటచెరుకు కస్తుండింది. నీవీరోజు దాన్ని నున్ని పైరుపెట్టి పండించుకొని భుక్తి గడువు బూశావు. అది వీలు కాదంటాడు. కొండారెడ్డి.

"ఆ మారాజుకి పక్కిరోణ్ణి నేనే చిక్కాను కామాల"

"పక్కిరోణ్ణని నీవనుకొంటావు వూళ్ళో నివుతున్నబొటుదారు లెఖ్ ఏ మైనా నిది యనుగుండెలే - యింతమాత్రం నిలబడతావని నేననుకోలేదు.

"కాస్త కొండ్ర చిక్కిద్దని ఆశపడ్డాను — దీనిముందా మొయ్యి ఎన్ని తిపరాలు! రాత్రిళ్లు కునుకు రాదంటె నమ్మండి-అయితే ఆటొస్తారు-కొండారెడ్డికాడికి—"

"ఎందుకు మొరపెట్టుకోటానికా—"

"కాదు-ఏందయ్యా ఈ అన్నాయం అని అడగటానికి"

"నీ కేపోయి అడుగు నేనెందుకు—"

"అయితే గాంటాగా—"

"రమ్మంటె వస్తా-కాని నామొఖం చూస్తే అతడు నిప్పులుతొక్కినకోతవుతాడు—" కాంతయ్యను తీసుకొని వెంకటేశు కొండారెడ్డి దగ్గరికి పోయేప్పటికి అతడు చుట్టతాగుతూ నేద్యర్థిళ్లకు ముందలచెప్తున్నాడు - వెంకటేశు రావడంచూసి—

"ఏంరో- యిబు బయలుదేరావ్ —"

"పశువులకాడోడితో కొంచెం చెప్పండి, మీ పొదాలచలవన యింత కొండ్రచేసుకుంటే నాశనంగా మేసిపోయినై—"

"చుట్టు బీడు - కాస్త పచ్చగావుండే అలుసుకుదోల్తయ్ — లింగడు నిమీద ఏదో చెప్పాస్తే-నే నేమందలించి కాస్త జాగ్రత్తగా వుండమన్నాను. ఎవరికయినా కష్టం కాదూ! నోటికాడి కొచ్చినపైరు,"

"ఏదో మీ దయ-కాని నోటీసివ్వించారే—"

"వైకం కట్టమని కదూ—నీకేంలే కాంతయ్య వుండలా"

"ఏం — ఎత్తేస్తుండారే—మే మేదో చేసామే అనుకోండి. అంతకు పైచెయ్యిగా మీరు పోతుంటిరే—"

"లేకుంటె నలుగురిలో నగుబాటు గదూ, కాంతయ్యా—వెధవపోరంబోకు పోయిందని కాదు — వెంకటేశుమీద ఏగుండి అంతకంటె కాదూ—గ్రామానికి కొన్ని కట్టుబాట్లుంటయ్యా - అవి బెడిస్తే-పెద్దని చిన్నని యేముంది. నాకు చేతనైంది నేనూ చెయ్యాలిగా—"

"పైకానికి కస్సాలపెడితే—"

"పెట్టాలిసాచ్చింది. వారంలోజుల్లో కట్టు" అంటూ కొండారెడ్డి లేచి యింట్లోకి వెళ్ళాడు.

వెంకటేశు యింటికొచ్చి మంచాని కడ్డం పడ్డాడు. నారాయణకచ్చి మరునాడు కేసు వాయిదా అని చెప్పాడు. వెంకటేశుకి తల దిమ్మెక్కింది ఆ రాత్రి కలత నిద్రపోయాడు.

చెట్లువరికిన కేసుకు చెరి పాతికరూపాయలు జుల్మానాపడ్డది. వెంకటేశు ముఖం వేలాడేసు కొని యింటికొచ్చాడు.

ప్రోనోటుబాకి - జుల్మానా వందా యాభై రూపాయలు కట్టాలి. అప్పిచ్చే పావుకార్లు ఇళ్ళకి కాళ్ళరిగి పొయ్యేట్టు తిరిగాడు. ఎవరూ యివ్వలేదు ఏదో వకటి అమ్ముకినిచే - కొంపాకటుంది-దున్నపోతు / లున్నయ్ - కొంప తల దాచుకోటానికి. దున్నపోతులు జీవనాధారం. ఆభరికి దున్నపోతులమ్మటానికే నిశ్చయించాడు. అమ్మేశాడు. ఇంకా కొరబడ్డది, చిన్నమ్మ కాళ్ళ గొలుసులు కడియాలు అమ్మాడు. ప్రోనోటుబాకి-జుల్మానా చెల్లించివచ్చి నులకమంచం మీద కూలబడ్డాడు. పోలమ్మ వచ్చి తిండికి పిలిచింది. వెంకటేశు పలకలేదు. కూతురు చిన్నమ్మ వచ్చి పిల్చింది. వెంకటేశు — "వస్తావా — అమ్మా" అన్నాడు. ఆభరికి నారాయణొచ్చి — "లే మామా చాలా పొద్దుపోయింది అన్నాడు.

"ఆ లేస్తాకాని - కాంతయ్య చెప్పినట్లు యిది పోగాటమే నారాయణా - శక్తున్నంతవరకు పోరాడుదాం-కయ్యాని మాత్రం విడుపోద్దు - ఏమంటావ్ —" అని నారాయణవైపు చూశాడు.

"నీమాటనే నెప్పుడు కాదన్నాను మామా"

"అంతే కయ్యాని మాత్రం విడువకూడ్దు—" అంటూ వెంకటేశు వుత్సాహంతో లేచి యింట్లోకి వెళ్ళాడు. నారాయణ పందిట గుంజకానుకొని వున్న భార్యచెవిలో—" మీ నాయనకి ఆ పోరంబోకు పొలం అప్పుడే పంచి ప్రాణం నావుంటుంది." అన్నాడు. "ఎవుకి చుర్రుం—" అంటూ చిన్నమ్మ నారాయణ చేతులను విడిపించుకొని తుర్రుమంటూ యింట్లోకి పారిపోయింది.



"చండీరాణి" లో యన్. టి. రామారావు, భానుమతి

"ముగ్గుబుట్టవంటి తలా, ముడతలు తేరిన దేహం"

ఫొటోగ్రఫీ: ప్రథమ బహుమతి

ఆర్టిస్టు: జి. సంజీవరావు, (విజయవాడ.)

అభినయ మొక విశిష్ట కళ

(3 వ పేజీ తరువాయి)

కాళ్ళు విరగొట్టుకోటంలేదు. నేచెప్పినట్టుచెయ్యి. ఆ మూల గోడను ఒక ఎలక గీకుతోందని వూహించుకుని వినడం అభినయించు.

కిన్నెర: సరే. (మొదట కుడి చెవితో, తర్వాత ఎడమ చెవితో వినటం నటించింది. కాని నటన చాలా కృత్రిమంగా వుంది. సున్నితమైన ఎలక గోకుడు వింటున్నట్టులేదు.)

నేను: సరే. బజారులో బ్యాండు వాయిస్తున్నారనుకో. అట్లెట్లావింటావు?

(కిన్నెర కిందటిలాగానే నటించింది. బ్యాండు వింటున్నట్టులేదు. నాకు నవ్వు వచ్చింది. తన నటనలో ఏదోదోషముందని గ్రహించి కంగారుపడింది.)

నేను: నీ నిస్సహాయతను గుర్తించావనుకుంటా. శబ్దం అట్టేరాని ఎలుక గీకుడు వింటానికీ, బిగ్గరగావాయిస్తున్న బాండుమేళం వింటానికీ భేదం నువు గ్రహించలేదు.

కిన్నెర: మీరు నటించమన్న భావం వ్యక్తం చేయడం మహాకష్టం.

వివిధ విధాల నటన

నేను: బాహుకుడి వేషం వేసి విధిని దూర్చడం మాత్రం తేలికా? మానవజీవితంలోని స్వల్ప విషయాన్నైనా సరిగా సృష్టించడం నీ చేత కాదు. మనసును ఒక విషయంపై కేంద్రీకరించడం నీ చేతకాదు. జటిల భావాలనూ, ఉద్వేగాలనూ సృజించటం చేతగాకపోగా నీ పంచేంద్రియాలే నీ స్వాధీనంలో లేవు. ప్రతి నిత్యం యిలాంటివి అభ్యసించాలి. కావాలంటే యిలాంటి సమస్యలు చెయ్యి చెబుతా కొన్ని వేలు నీవు ఊహించుకోవచ్చు.

కిన్నెర: సరే. అలాగే సాధన చేస్తా. మీరు చెప్పినట్లల్లా చేస్తా. అప్పుడు నేను నాటకరంగంమీద పైకి వస్తానా?

నేను: యీ మాత్రంతో నువు పెద్ద స్టారువి అయిపోతావను కున్నావేమో? ఊసలు వినడం, చూడడం, యదార్థంగా సంకేతం పడటంచాలదు. యివన్నీ వందల విధాలుగా నటించటం నేర్చుకోవాలి. నువు వేషం వేసుకుని స్టేజీమీద నిల్చున్నావనుకో! తెరయెత్తుతారు. వెళ్ళిపోతున్న కారుమోత వింటున్నట్టు నువు అభినయించాలి. ఆ సమయంలో ప్రేక్షకుల మనసు వివిధ విషయాలమీద కేంద్రీకరింపబడి వుంటుంది. కొంతమంది తమ ఇంటి గొడవలు ఆలోచిస్తుంటారు. కొంతమంది రాజకీయాలు మాట్లాడుతుంటారు. కొంతమంది దృష్టి పక్కనవున్న ఆడవాళ్ళ మీద వుంటుంది.

నీ భావనా జగత్తు గొప్పది

భావనా జగత్తులోని కారు వెళ్లిపోయే ధ్వని అనే స్వల్ప విషయం నువు వింటున్నా, వీరంతా తమ ఏకాగ్రతకంటె నీ ఏకాగ్రత ప్రధానమైందిగా భావించేట్టు చెయ్యాలి. నీ భావనాజగత్తులోని కారుముందు తమ స్వంత విషయాలు తలపెట్టడం సమంజసం గాదని వారనుకునేటట్టుచేయాలి. ఆ క్షణంలో తమకంటె నువు శక్తివంతమైన దానివనీ, ప్రపంచంలోకల్లా ప్రధానమైనదానవనీ, నీ కెవ్వరూ ఆటంకం కల్గించగాడనీ భావించేట్టు చెయ్యాలి. చిత్రకారుడు చిత్రం గీస్తుంటే యెవరూ అతని పనికి ఆటంకం కలిగించరు. నటుని సృష్టికి ఆటంకం కలిగేట్టు ప్రేక్షకులు ప్రవర్తించారంటే అది నటుని తప్పు. నటులందరికీ ఏకాగ్రత వహించే శక్తివుండి, నే చెప్పిందంతా అర్థం చేసుకుంటే యెటువంటి చిక్కులూ రావు.



"వర్తమాన భవిష్యత్‌లు"

ఆర్టిస్టు: శ్రీ పి. వీరన్న (విజయవాడ)

(ఫొటోలలో ద్వితీయ బహుమతి పొందినది)

కిన్నెర: దీనికి నటుడికి కావలసిందేమిటి?

మూడు ప్రధాన విషయాలు

నేను: ప్రతిభ, శిల్పం, ప్రతి నటుడు, మూడు విషయాలు అభ్యసించాలి. మొదటిది: శరీర న్యాయామము. శరీరంలోని ప్రతి అవయవమూ, ప్రతి కండరమూ, ప్రతిస్నాయువూ నీ ఆదుపాజ్ఞలో ఉండాలి. సంపూర్ణ శరీర సౌష్టవంగల నటుడిచేత ఎంతటి పనైనా చేయించవచ్చు.

కిన్నెర: అయితే శరీర వ్యాయామానికి యెంతకాలం వినియోగించాలి?

నేను: ప్రతిరోజూ గంటా గంటన్నర కసరత్తు, నాట్యం, సంగీతం, మూకాభినయం, వేషధారణ, ప్రాణాయామం, కత్తిసాము అభ్యసించాలి. యిలా సంవత్సరన్నరసాలు విడవకుండా అభ్యసిస్తే నటుడికి మంచి అవయవ సౌష్టవం ఏర్పడుతుంది.

యికరెండోది: మేధా, సంస్కృతీ సంబంధమైంది కాళిదాసు, భవభూతి, భాసుడు, షేక్స్పియర్, బెర్నార్డ్ షా, ఇబ్సన్, గోర్కీ మొదలైన వారి కళాకళ్యాణ గురించి చర్చించాలి. నటుడికి సంస్కృతీ కావాలి. ఈ మహారచయితలు యే ఆశయంకోసం తమ జీవితాలు అంకితం చేశారో, వారి నాటకాలు యెలా ప్రదర్శించబడ్డాయో తెలిసుండాలి. ప్రపంచ సాహిత్యాన్ని ఆకళింపుచేసిన నటులు కావాలి. వివిధ దేశాలలో, వివిధ కాలాలలో వచ్చిన కవితారీతులను అవగాహన చేసుకున్న నటులు కావాలి. చిత్రకళాచరిత్ర, శిల్పకళాచరిత్ర, సంగీతకళాచరిత్రా తెలుసుకుని ఆయాకాలాలకు సంబంధించిన శైలిని జీర్ణించుకుని గొప్ప చిత్రకారుల వ్యక్తిత్వం గుర్తించిన నటులు కావాలి. మనస్తత్వశాస్త్రం, ఉద్వేగ ప్రదర్శనా విధానం, భావాల క్రమబద్ధతా తెలిసుండాలి. మానవ శరీరశాస్త్రం, గొప్ప గొప్ప శిల్ప ఖండాలు పరిశీలించి వుండాలి. నటుడికి స్టేజీమీద యివి తారసిల్లుతాయి. వాటితో పనిచేయాల్సి వుంటుంది. ఈ మేధాశిక్షణవల్ల నటుడు రకరకాల పాత్రను అభినయించగల్గుతాడు.

ఇక మూడోది: అతి ప్రధానమైనది మానసికశిక్షణ. మానసిక సంస్కారం. సంకల్ప మాత్రంచేత వ్యక్తీకరించవలసిన ప్రతిచేష్టా, ప్రతిపరివర్తనా వ్యక్తీకరించడానికి అనువుగా అభివృద్ధి చెందిన మనసులేనిదే నటించి ప్రయోజనంలేదు. అంటే రసయితచిత్రించిన యేఅవస్థలైనా మనగల్గినమనసు నటునకుండాలి. అటువంటిమనసులేనిదే నటుడు గొప్పవాడు కాజాలడు. చాలా కాలంయెంతో శ్రమకోర్చి, అనేకప్రయోగాల ద్వారా దీనిని సాధనచెయ్యాలి. ఆ సాధనలో యీ క్రింది శక్తులను వృద్ధిచేసుకోవాలి: వూహించగల్గిన వివిధ అవస్థలలో పంచేంద్రియాలను స్వాధీనంలో వుంచుకోవాలి. భావస్మృతి, ఆవేశస్మృతి, భావనాస్మృతి, రూపకల్పనా స్మృతి అభివృద్ధిపర్చుకోవాలి.

కిన్నెర: వీటినిగురించి నేనెన్నడూ వినలేదే?

ఉద్వేగభావవ్యక్తీకరణ

నేను: యెన్నడూ వినకపోయినా "విధిని దూరడ" మంత తేలికే. యిది కూడా భావనాశక్తిలో విశ్వాసం, భావనాశక్తి వృద్ధిచేసుకోవాలి. స్వాభావికత, పరిశీలన, మనోబలం, వివిధ ఉద్వేగాల వ్యక్తీకరణ శక్తి, హాస్యభావం, విషాదభావం పెంపొందించుకోవాలి.

కిన్నె: యివన్నీ అభివృద్ధి పర్చుకోటం సాధ్యమేనా?

నేను: స్వతస్సిద్ధంగా వుండవలసింది గాని పెంపొందించుకోగానిది యింకోటుంది. అదే ప్రతిభ.

[కిన్నెర నిట్టూర్చి, తీవ్రంగా ఆలోచించ సాగింది. నేనూ మౌనంగా కూర్చున్నా.]

కిన్నెర: మీరు నాటకకళని ఏదో గొప్పదానిలాగా, అతి ప్రధానమైన దానినిగా చిత్రిస్తున్నారు?

నేను: అవును. నా దృష్టిలో నాటకకళ అతి నిగూఢమైంది. ప్రపూర్ణత కోసం, అమరత్వం కోసం మనం కనే స్వప్నాలు అద్భుతంగా ఆనిగూఢతలో మేళవించబడతాయి. అటువంటి నాటక కళ కోసమైతేనే జీవితాలు ధారపోయవచ్చు.

[నేను లేచాను. కిన్నెర నాకేసి విచారంగా చూసింది. ఆ నేత్రాలు వ్యక్తీకరించిన భావం నాకు అర్థమైంది]



"ఉపాధ్యాయుల నివాస గృహం"

[చిత్రీకరణ ఆట్ట]

చిత్రకారిణి: పి. కృష్ణవేణి (14 సం॥)

పశ్చిమ బెంగాల్ లేఖ

జమీందార్లకు పాలుపోసి పెంచే

పశ్చిమ బెంగాల్ జమీందారీ బిల్లు

పశ్చిమబెంగాల్ శాసనసభా సమావేశం యిక కొన్ని రోజులలో ముగియవస్తుందనగా, ఎస్టేటు ఎక్విజిషన్ బిల్లు ప్రతిపాదింపబడింది. ఈ బిల్లును పరిశీలించడానికిగాను ఒక సెలక్టుకమిటీని నియమించారు. కాంగ్రెసుకు మెజారిటీ వున్నప్పటికీ, ఇంతకంటే ముఖ్యమైన చట్టాన్ని ఆమోదించేముందు, ప్రజాభిప్రాయ సేకరణ శ్రేయోదాయకం, కాని ఆ విధంగా కాంగ్రెసు ఈ చట్టాన్ని ప్రజల అభిప్రాయం తెలుసుకుందుకు ముందుగా విడుదలచేయలేదు. కారణం ప్రజాభిప్రాయమంటే వారికిగల భయమే.

దీనివల్ల ఒరిగేదేమీలేదు

బెంగాల్‌రాష్ట్ర కిసాన్‌సభ ఈ విధంగా వ్యాఖ్యానించింది. "ఈ బిల్లు కార్న్‌వాలిస్ సృష్టించిన పెర్మనెంటు సెటిల్‌మెంటు విధానాన్ని పోగొట్టుతుందనేమాట నిజమే. అయినప్పటికీ భూస్వామ్య వ్యవస్థలో వచ్చేసూర్యేమీ కనబడదు. రైతులవద్ద శిస్తులువసూలు చేసే జమీందారులకు, మధ్య దళారులకుగల హక్కును, ఎంతో పెద్దమొత్తం పెట్టి ప్రభుత్వమే కొనుక్కుంటున్నది. అంటే జమీందారులస్థానే ఇదివరకు జమీందారులు నిర్వహించిన పనిని, ప్రభుత్వం తనకు తానే నిర్వహిస్తుంది. జమీందారులు, పెద్ద పెద్ద భూఖండాలను ఆక్రమించే అవకాశం, ఎప్పటికి మల్లేవుంటుంది. పంటలను పండించే రైతులకు భూములపై ఎట్టి హక్కుగలగబోవడంలేదు; నూత్న రూపంలో వారిని పీడించడం, జమీందార్లకు చెల్లించబోయే నష్టపరిహారాన్ని ప్రజలందరూ చెల్లించుకోవడం, ఈ చట్టంవలన కలగబోవు మహోపకారాలు! భూస్వామిక విధానానికిగల సమస్త హక్కులను కొనుక్కోవడంవల్ల, జమీందారులకు పెద్ద మొత్తాలను నష్టపరిహారంగా చెల్లించడంవలన, జమీందారుల, జోతేదార్ల నాయకత్వాన సహకార సంఘాలను వడిపిస్తూ వుండడంవలన, ఈచట్టం ఏ మాత్రం రైతులకు, వ్యవసాయానికి ఏమాత్రం ఉపయోగపడదు."

బెంగాల్‌రాష్ట్ర కిసాన్‌సభ 12 న సమావేశం పైవిధంగా, తన అభిప్రాయాన్ని ప్రకటించింది "పేదరైతులకు భూములులేని నిరుపేదలకు, భూమిని పంచడంవలనే, ఎట్టిభూమి సంస్కరణలైనా ఫలప్రదమవుతవి తప్ప, కొత్త రూపంలో, జమీందారులకు పీడించే అవకాశం ఈయడంవలన కాదు.

జమీందార్లకు సౌకర్యం

రైతులు యిప్పుడు చెల్లిస్తున్న శిస్తులు ఈచట్టంవలన తగ్గింపబడడంలేదు. ఇది వరకు పన్నులులేని భూములపైకొత్తగా పన్ను విధింపబడ్డాయి. తక్కువ పన్నులవి, హెచ్చు చేయబడ్డాయి. రైతులు ఈయవలసిన పాతబకాయిలను రద్దుచేయడంమాట అలావుండగా, వాటిని ముక్కుపిండి వసూలు చేయాలని, ఈ చట్టం నిర్దేశిస్తోంది. "పంట - భాగాలరులకు" ఈచట్టం ఏమీ హక్కులను కల్పించడంలేదు; వారికిగల భూమి హక్కులను స్థిరపరచలేదు.

జమీందార్లు, మధ్య దళారీలు, కుటుంబపెద్ద ఒక్కొంటికి 25 ఎకరాల మాగాణీని, ఏటా రెండు పంటలుపండే భూమిని, 15 ఎకరాల బంజరును తమ స్వంతంక్రింద అట్టిపెట్టుకోవచ్చునని చట్టం అంగీకరించింది. తేయాకుతోటల యజమానుల ప్రసక్తి లేనేలేదు. జమీందారులు, నిర్మింపబోయే "కోఆపరేటివ్"ను చట్టం ఏమీ బాధించదు.

కిన్నెర: వీటినిగురించి నేనెన్నడూ వినలేదే?

ఉద్వేగభావవ్యక్తీకరణ

నేను: యెన్నడూ వినకపోయినా "విధిని దూరడ" మంత తేలికే. యిది కూడా భావనాశక్తిలో విశ్వాసం, భావనాశక్తి వృద్ధిచేసుకోవాలి. స్వాభావికత, పరిశీలన, మనోబలం, వివిధ ఉద్వేగాల వ్యక్తీకరణ శక్తి, హాస్యభావం, విషాదభావం పెంపొందించుకోవాలి.

కిన్నె: యివన్నీ అభివృద్ధి పర్చుకోటం సాధ్యమేనా?

నేను: స్వతస్సిద్ధంగా వుండవలసింది గాని పెంపొందించుకోగానిది యింకోటుంది. అదే ప్రతిభ.

[కిన్నెర నిట్టూర్చి, తీవ్రంగా ఆలోచించ సాగింది. నేనూ మౌనంగా కూర్చున్నా.]

కిన్నెర: మీరు నాటకకళని ఏదో గొప్పదానిలాగా, అతి ప్రధానమైన దానినిగా చిత్రిస్తున్నారు?

నేను: అవును. నా దృష్టిలో నాటకకళ అతి నిగూఢమైంది. ప్రపూర్ణత కోసం, అమరత్వం కోసం మనం కనే స్వప్నాలు అద్భుతంగా ఆనిగూఢతలో మేళవించబడతాయి. అటువంటి నాటక కళ కోసమైతేనే జీవితాలు ధారపోయవచ్చు.

[నేను లేచాను. కిన్నెర నాకేసి విచారంగా చూసింది. ఆ నేత్రాలు వ్యక్తీకరించిన భావం నాకు అర్థమైంది]

సునీల్ మున్షీ

నూతన విద్యాప్రణాళిక ఆంతర్యం

[5 వ పేజీ తరువాయి]

వాసులైన విద్యాధికులతోను, మతతత్వవాదులతోను కూడియుండి బలహీనముగా వుండగలదని, అట్టి పరిస్థితులలో ధనికులు, భూస్వాములు, హరిజనులు, నేడు సాగించున్న చున్న దోపిడి నిరభ్యంతరముగా సాగిపోగలదని యీ ప్రభుత్వంయొక్క అంచనా.

పల్లెటూళ్ళకే పరిమితం ఎందుకు?

ఈ విధానము పల్లె ప్రజలకు నల్లమందు వంటిది. ఇటువంటి పాఠశాలలకు రాజాజీ, మంత్రి ఎం. వి. కృష్ణారావు, వారి వర్గమువారు, తమ పిల్లలను పంపుతారా? వారికీ విద్యావిధానం పనికిరాదు. అందువల్లనే ఈవిధానమును పల్లె ప్రాంతములకు పరిమితం చేయటం జరిగింది.

అసలు రహస్య మేమనగా ప్రజలకు తగిన ప్రాథమిక విద్య నొసగుటకు, ప్రతి పౌరునకు ఉద్యోగమును చూపించు బాధ్యతవహించుటకు, యిష్టము, శక్తిలేని యీ అభివృద్ధినిరోధకులు తమ దివాళాకోరు పంథాను కప్పిపుచ్చుకొనుటకు ఎన్నో కల్లబొల్లికబుర్లు చెప్తూచున్నారు. అభివృద్ధిపొందిన ఏ దేశంలోను ఇటువంటి విద్యావిధానంలేదు. 6-14 సం॥ మధ్య పాఠశాలలకుపోవు బాలబాలికలు విషయ పరిజ్ఞానముతో తృప్తిపడినచో ప్రజాస్వామికమునకు తగిన పౌరులు కాజాలరు. ఈ వయస్సులో విద్యార్థులందరు మంచి అలవాట్లను, వాదనాశక్తిని, మంచిచెడుగులను విడదీయగలశక్తిని, మంచిఆదర్శములను, అభివృద్ధిచేసుకోవలసి యున్నది. కాని యీ నూతన విధానమును అంగీకరించినచో, చక్కని అలవాట్లను, జీవిత విధానమును, నేర్పుటలో ఉపాధ్యాయులకంటే తల్లిదండ్రులేనిపుణులనియు సమర్థులనియు అంగీకరించిన వారమగుదుము. తత్ఫలితముగా నేటిసమాజంలో నున్న చెడు అలవాట్లను శాశ్వతముకాగలవు. విద్యార్థులు మానసికాభివృద్ధికి ఉపాధ్యాయులకు బాధ్యతవుండదు. మరియు బాలబాలికలు (6 14 మధ్య) వృత్తులు నేర్చుట మల్లానాను చూపించుట కవకాశములేదు.

వివిధ దేశాలలో విద్యావిధానం

ఐనప్పటికి యీ విధానము వారి మానసిక ప్రవృత్తికి వ్యతిరేకముగా వారిని నిర్భంధముగా కూలీలుగా తయారుచేయగలదు. టెక్నికల్ విద్యలో ఎంతో అభివృద్ధిని సాధించిన ఇంగ్లండులో 12 సం॥ల నిండని విద్యార్థులకు ప్రైమరీ విద్యను, 12-14 సం॥ మధ్య టెక్నికల్ విషయంలో కూడిన ప్రైమరీ విద్యను పూర్తి టెక్నికల్ విద్యను, 14 సం॥ ప్రైబడిన వారికి పూర్తి టెక్నికల్ విద్యను నేర్పుచున్నారు. సోవియట్‌రష్యాలో 15-17 సం॥మధ్యబాలురకు, 16-18 మధ్య బాలికలకు యంత్రాగారములలోను యితర ప్రాంతములలోకూడ టెక్నికల్ విద్య నొసగుచున్నారు. టెక్నికల్ ప్రైనింగు పూర్తికాగానే ప్రతివ్యక్తికీ పరిశ్రమల్లో ఉద్యోగమును చూపించుబాధ్యత సోవియటు ప్రభుత్వం తీసుకొనియున్నది. కాని ప్రజాస్వతంత్రికమైన మనప్రభుత్వం పేదప్రజల పిల్లలందరిని అజ్ఞానంలో ముంచి, అక్షరాస్యులయిన కూలీలుగా తయారుచేయుటకు, పేదప్రజలకొక ప్రత్యేక విద్యావిధానమును తయారుచేయుచున్నది. ప్రొఫెసర్ మెడిగన్‌స్కీ చెప్పినట్లు పెట్టుబడిదారీ దేశములలో వివిధవర్గములకు వివిధములయిన పాఠశాలలుంటాయి; పేదవారి కొరకుమైన పాఠశాలలు వుంటాయి. (పబ్లిక్ ఎడ్యుకేషన్ ఇన్ యు. యస్. యస్. ఆర్. 10 వ పేజీ)

ఈ విధంగా పేద ప్రజలను వైజ్ఞానికంగాను, రాజకీయంగాను, ఆర్థికంగాను, అణచివేయుటానికి సిద్ధపరచబడిన ఈ ప్రాథమిక విద్యావిధానమునకు ఆంధ్రులు తమ బిడ్డల భవిష్యత్తును గురి చేస్తారా? ఆంధ్రరాష్ట్రం, రాజధాని, మున్నగు పెద్ద సమస్యలను గురించి యోచించుచున్నప్పటికి-ఈప్రమాదకరమగు విద్యావిధానమును అమలులోకి తేకుండా వుండునట్లు బ్రహ్మాండమైన ఆందోళన చేయవలసిన బాధ్యత ఆంధ్రులపైనా, తెలుగు పత్రికలపైనా యెంతైనా వుంది.

ఆంధ్రులు తమ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను గురించి చర్చించుచున్న ఈ సమయమున శాసనసభను మద్రాసు స్టేట్ విద్యాసలహా సంఘమును కూడ సంప్రదించకుండా రాజాజీ, మంత్రి ఎం. వి. కృష్ణారావుగార్లు ఈవిధానమును మిక్కిలి ప్రజాస్వామిక వ్యతిరేక పద్ధతిలో ఆంధ్రులపైన రుద్దనున్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన మరునాడు తమిళవాడులో రాజాజీ ఆటకట్టు కావచ్చు. మరియు ఆంధ్రలో రాజాజీగారి శిష్యులకుకూడ తమ గురువుగారి అదృష్టమే లభింపవచ్చు.

ప్రభుత్వం హడావుడిపై విమర్శలు

అందువలననే, వీరు హడావుడిగా అధికారులపై స్వారీచేస్తూ, మద్రాసు హెడ్మాస్టర్లసంఘం యీ విధానమును వెంటనే రాష్ట్రమంతటా అమలు పరచవద్దని కోరినప్పటికీ, ఆంధ్ర రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ యొక్క 4 వ మహాసభ యీవిధానమును అమలు పరచవద్దని కోరినప్పటికీ, మితవాద పత్రికయైన హిందూ (5-6-53) కూడ, తన సంపాదకీయంలో "పల్లెటూళ్ళకు చెందిన వృత్తిదారు ఉపాధ్యాయుడుగా అర్హుడు కాదని, రోజు 1 కి 3 గం॥ పాఠములు నేర్చుకున్న విద్యార్థులకు ఎక్కువ విషయ పరిజ్ఞానం కలగదని, ఉపాధ్యాయుని బాధ్యతను తల్లిదండ్రులపై వేయుట మంచిదికాదని, పల్లెలలో 6 నెలల పాటు పనిపాటులుండవని, చెప్పుచు, యీ విధానమును కొన్ని గ్రామాలలోమాత్రము ప్రయోగరీతి ఫలితములను పరిశీలించుట విశేషమైన పనియని సలహా యిచ్చినప్పటికీ, తమ నిర్ణయమును మార్చుకొనుటకు అంగీకరించలేదు.

విద్యావేత్తలను, శాసనసభను, ఉపాధ్యాయులను, సంప్రదించకుండా వారు పలదన్నను, ఆంధ్రరాష్ట్రం విడిపోనున్న యీ సమయములోనే, సెంకండరీ విద్యాకమిషన్ రిపోర్టు బయటపడకముందే, ! ఈ విధానమును అమలుపరచి వీరు మనల నేవిధంగానూ ఉద్ధరించపోవటంలేదు. పైన వివరింపబడినట్లు యిది రాజాజీ-కృష్ణారావుగార్ల కుట్ర.

పేదల బిడ్డలకు కళలు అక్కరలేదా?

దీని ఫలితంగా, ప్రజలకు సరియైన ప్రాథమికవిద్య లభించకపోవటమేగాక విద్యా ప్రమాణములను నిలబెట్టువిషయములోను, ప్రజలకు ఉద్యోగము లేదా వృత్తిని చూపించు విషయములోను ప్రభుత్వం బాధ్యతారహితంగా ప్రవర్తించుటకు వీలు కలుగుతుంది. పేద ప్రజల బిడ్డలందరియొక్క భవిష్యత్తు 6-12 సం॥లమధ్యనే నిర్ణయింపబ